# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine
from The Telugu Fine Arts Society, Inc.


MAHA SIVARATHRI

MARCH 7, 1997



మహాశివరాత్రి

మార్చి 7, 1997

**TFAS Home Page URL address: http://shell.idt.net/~jonnada1**

Bulk Rate
US Postage
Paid
Permit # 55
Somerset, NJ

Address Correction Requested

**MARCH 1997**


ABSON
IMPORTS, INC.
1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
Tel: (908) 205-1515; Fax: (908) 205-1516
email: absil@aol.com
On other days by appointment only
నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం
We carry Freshwater Pearls, Coral,
Goldstone, Jade & Semi-Precious Beads,
Readymade Semi-Precious Stone
Necklaces ... and much, much more!
You are invited to come and visit our
new showroom and
TAKE ADVANTAGE OF OUR
GOOD QUALITY & PRICES
On Other Days By Appointment Only
abson imports
1628 Oaktree Rd
wood ave
Exit 131
Garden State Pkwy.
SOUTH
HWY 27

1096/997

**From The President ...** **March 1997**

Dear Members/Guests:

As I mentioned in my last month's letter, our youngsters are organizing Spring Festival on April 5, 1997 at Franklin High School, Somerset, N.J. Details of this program can be found elsewhere in this issue. These youngsters are working against many odds, and are making herculian effort to put together a good program. We invite you to come in large numbers to this program, and give encouragement and support to these youngsters.

As I stated many times in these columns, this association ***must*** transition its leadership to its youngsters, if it wants to continue. Youngsters should blend this organization to meet their needs in these very rapidly changing and complex times. Needs of my generation, who started this association fifteen years ago, should become secondary to the needs of our youngsters. I trust that this Spring Festival will mark a beginning of that transition. As a Founder-President of this association, I sincerely hope so.

**Rama K. Jonnada**
**President, TFAS**

## శివం

ఓంకారనాదములో ఓలలాడెను జగతి
ప్రణవనాదములోన పరవశించెను ధరణి
ఢమఢమ ధ్వనితోడ ఢమరుకము మ్రోగె
నిదురించు మదిలోన చైతన్యమే రేగె
నినదించు అందెలతో నర్తనమె సాగె
నటరాజు దిలకించి నయనాలు పండె
సిగపైన నెలవంక చల్లగా నవ్వె
ఇలజనుల హృదయాల వెన్నెలలె నిండె
కంఠాన కరినాగు పడగెత్తి ఆడె
అంతరంగమున యేదో అలలుగా పొంగె
జటనుండి గంగమ్మ జలజలా జారె
పాప పంకిలమంత పటాపంచలాయె
ఫాలనేత్రమునుండి అగ్నికలలు వెడలె
ప్రళయ రాత్రిని బోలు కలవరమెనిండె
శివుని కన్నుల లోన కరుణయే చిందె
పూజించు భక్తులకు పులకలే పుట్టె
అధరాన లాస్యమే లీలగా మెఱసె
గిరి తనయ ఎదలోన పూవులే విరిసె

-సుప్రభ
**Morristown, NJ**

Tel:(212) 888-3900
Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**Vaikunta Murty Gulivindala**
***President***

**(800) 469-5592**

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

***STOCKS & BONDS**
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

***Accounts Insured up to $50 million***

***Clearing Agent***
***Pershing/DLJ Secutities***

***Traders and Broker Inquiries welcome!***

1296/1197

# తెలుగు జ్యోతి

*********************************

సంపుటి:14 మార్చి 1997 సంచిక: 3

*********************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
**450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి



**Board of Trustees 1996 & 1997**

*President*
Dr. Rama K. Jonnada
77 Hillcrest Av.
Morristown, NJ 07960
P: (201) 267-1764
F: (201) 455-0874
e-mail: jonnada1
@chelsea.ios.com

*Secretary*
Mr. Raghav Ponnaluri
450 West End Av. # 60
No. Plainfield, NJ 07060
P: (908) 754-2063

*Treasurer*
Mr. Seshu Tatikola
P : (908) 238-1681
F: (908) 613-8842

**Committees**

*Special Programs*
Dr. D. Srinivasa Rao
P: 914-838-0840
e-mail: dsr@vnet.ibm.com

*Telugu Jyothi Publshing*
Mr. Diwakar Peri
(908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908)-463-0876
F: (908)-463-1221
e.mail: Kidambi1@aol.com

**Associate Editor**
Dr. Murty Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086
email: murtypbhavaraju@worldnet.att.net


## మామాట

తె.క.స. అద్యక్షులు జొన్నాడ రామకృష్ణగారు జనవరి తెలుగు జ్యోతిలో పాత సభ్యుల సంసారలలో మార్పులు వచ్చాయి, వాళ్ళ పిల్లలు పెద్దవాళ్ళయి పోయారు, తె.క.స. ఉగాది, దీపావళి కార్యక్రమాలలో ఆసక్తి తగ్గింది అని వ్రాశారు. తె.క.స. బాధ్యత నెమ్మదిగా మన పిల్లలు తీసుకావాలన్నారు. సంపాదకులు రఘునాథ్ 'మామాట' లో అవే మాటలు చెప్తూ, క్రొత్త వాళ్లు సభ్యులు కావాలని కూడా వ్రాశారు.

ఈ సమస్యలగురించి ఆలోచిస్తుంటే నాకు కొన్ని సందేహాలు వచ్చాయి. 1960–70 లలో వచ్చిన వాళ్ళ పిల్లలు పెద్దవాళ్ళవడం, వాళ్ళలో చాలమందికి తె.క.స. లో ఆసక్తి తగ్గడం అయి ఉండవచ్చు. కాని ఆతరం వాళ్ళెంతమందున్నారో, అంతమంది 1980–90 లలో వచ్చారు. ఈ తరువాత తరం వాళ్ళకి పిల్లలు ఉన్నారు. ఆ పిల్లలు సంగీతం, నాట్యం నేర్చుకుంటున్నారు (Internet browsing తో పాటు). వాళ్ళకి కూడా తెలుగు సారస్వతం–సంస్కృతి లో ఆసక్తి ఉన్నట్టే అనిపిస్తుంది. అయితే వాళ్ళలో చాలామంది తె.క.స. సభ్యులు అయూరా? వాళ్ళు మన కార్యక్రమాలలో పాల్గుంటున్నారా? మనకు సరయిన statistics తెలియదు. ఈ 'చిన్న' తరం వాళ్ళు ఎంతోమంది ముందుకు రాక పోవడానికి కారణం 'పెద్ద' తరం వాళ్ళు వాళ్ళకి సరయిన అవకాశం, ప్రోత్సాహం ఇవ్వక పోవడమా? మన కార్యవర్గంలోని, సభ్యులలోని చిన్నతరం వాళ్ళు ఈ సమస్యని పరిష్కరించడానికి (కనీసం అర్ధం చేసుకోవడానికి) తోడ్పడాలి. వాళ్ళకి తెలుగు సారస్వతం–సంస్కృతి లో ఆసక్తి లేదా? భార్యా, భర్తలు ఇద్దరూ ఉద్యోగాలు చేయడం వల్ల తీరిక లేదా? ఎటువంటి తె.క.స. కార్యక్రమాలు వాళ్ళకి ఇష్టం? ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి. మీరేమంటారు?

–మూర్తి భావరాజు

విషయసూచిక


| | |
|---|---|
| From the President | 3 |
| శివం.......సుప్రభ ........ | 3 |
| మామాట.......... | 4 |
| హైదరాబాదు లేఖ...... ముదిగొండ శివప్రసాద్ ....... | 7 |
| మెఱపులు ..... వేమూరి వేంకట రామనాథం ..... | 8 |
| ఇరవయ్యవ శతాబ్దపు కవులు ..... కల్లూరి శ్యామల..... | 11 |
| క్రిస్మస్ డే–కృష్ణా జ్యూవెలర్స్ ..... రాధికా శాస్త్రి ..... | 14 |
| Love ...... Suprabha .... | 15 |
| తిక్కన కవితా చిత్రాలు ...... దూసి ధర్మారావు ..... | 16 |
| తెలుగు గీతి ..... ఒగేటి ఇందిరాదేవి ..... | 18 |
| Food for Thought ..... Murty Bhavaraju ..... | 20 |
| Love .... Suprabha ....... | 21 |
| మహేశ్వర పంచరత్న స్తోత్రం .... గు|| లక్ష్మీ కమలమ్మ ..... | 22 |
| శివోహం ..... సాయిలక్ష్మి ...... | 22 |
| కూచిపూడి నృత్యం ..... బందా కనకలింగేశ్వరరావు ..... | 24 |
| మల్లిఖార్జున ..... సాయిలక్ష్మి ..... | 33 |
| నేను ..... వేణు దశిగి ..... | 34 |
| శనివారం సమస్య ..... భా||ప|| మూర్తి ..... | 34 |
| Second Generation Careers ..... | 35 |
| Membership Application ..... | 36 |
| Matrimonials ...... | 37 |



EDITORIAL COMMITEE: We are in the process of reorganizing this committee.

++++++++++++++++++++++++++++++++++++++++

ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

*********************************************

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.

*"Sangeetha Gnanamu Bhakthivina Sanmargamu Galade Manasa"*

**THE TELUGU FINE ARTS SOCIETY**
In cooperation with

**THE TELUGU CULTURAL CENTER**
Cordially invites you to celebrate

# *SANGEETHA MURTHY TRAYA DINOTSAVAM*
***in honor of Sarvasri Thyagaraja, Syama Sastri, and Muthuswamy Dikshitar***

**on Saturday, April 19, 1997, at 8.30 AM**

at Sampson G. Smith Intermediate School
1649 Amwell Road, Somerset, New Jersey 08873
Public telephone: (908) 873-9890

Program

*8:30 AM - 9:00AM - Pooja by **Dr. M.K. Venugopal***
*9:00 AM - 10:30AM - Group Singing of Dikshitar's composition ("Vathapi" in Hamsadhwani ragam), Thyagaraja's Pancharatna Kirtanas,and Syama Sastri's Swarajathi ("Kamakshi" in Bhairavi ragam)*
*10:30 AM - 11:30AM - Veena Concert: **Kumari Indira Oruganti***
*Mridangam: **Chiranjeevi Ganesh Ramanarayanan***
*11:30 AM - 3:55PM - Individual Participation*
*3:55 PM - 4:00PM - Mangalam*

LUNCH FROM 12:00-1:00 PM IN TWO BATCHES BASED ON COLORED CARDS ISSUED TO THE ATTENDEES ON A FIRST COME-FIRST SERVED BASIS.

REGISTRATION DEAD LINE FOR PARTICIPANTS - APRIL 12, 1997

**ORDER OF PARTICIPANTS**

This year, based on last year's opinion poll, a new procedure will be used to determine the order of participants who have registered by the **April 12, 1997 deadline.** At 10:30 AM, on the day of the program, six names at a time will be drawn (at the end of each third participant) to determine the order. As many participants as possible will be accommodated until 3:45 PM only. **Only one Kriti of the Trinity** for not more than **5 minute** duration **(for both groups and individuals)** should be presented without swarakalpana or alaapana. Your cooperation for smooth running of this new procedure is very well appreciated.

**For information, please call: Bharathi Bhavaraju (908) 334-4586; Jyothi Rao (718) 886-4647; Lakshmi Kalluri (908) 390-9123; Madhavi Polepalli (908) 264-7422; Manu Das (908) 463-8832; Nirmala Kocherlakota (908) 302-1063; Prabha Raghunath (908) 463-0876; Rathna Kasinadhuni (908) 739-1925; Vijaya Chalikonda (908) 873-3773.**

*Directions:* **1.** Route 1 N or 1 S to Route 287 N*: **2.** NJTP, Exit 10 to Route 287 N*: **3.** GSP South, Exit 130 to Route 1 S. to Route 287 North.* **4.** BQE 278 W.-Verrazano-Narrows Bridge -Route 440 S- Outerbridge Crossing -287 North.*
***Route 287 N. or S.** to Route 527 S. (Exit 6, Easton Avenue) towards New Brunswick-2nd TL-right onto Cedars Lane-3rd light, left onto Amwell Road. After 1st light, find school on left within 1/8 mile.
**Route 18 N.** to George St, Easton Avenue exit-1st T.L.-left onto Franklin Blvd.-3rd T.L.-right onto Hamilton St. After 3rd TL ( it becomes Amwell Road) find school on the right within 1/4 mile.
**Route 27 N. or S.**, turn into Franklin Blvd. towards Somerset Business District. At 1st T.L.-left onto Hamilton St. After three lights (it becomes Amwell Road) find school on the right within 1/4 mile.

# TELUGU FINE ARTS SOCIETY

**proudly presents**

## SPRING FESTIVAL

**organized by youngsters in our community**

**5:00 - 9:30 p.m. on Saturday April 5th 1997**
**at Franklin High School, Somerset NJ**

**ADMISSION AND DINNER ARE FREE !!!**

**Program will consist of:**

- ★ **Dances, Music, Skits, Fashion show and other entertaining items**
- ★ **Honoring of a distinguished member in our community**
- ★ **Honoring the recipient of Raja Lakshmi Award and Jyothi Rao - K.V. Rao Award**

**Program Schedule:**

**Dinner 5:00 - 6:30 p.m.**
**Festival 6:30 - 9:30 p.m.**

**Food will be served on a first come first serve basis.**

**Spread the word and enjoy the Festival with family and friends !!!**

**Directions: 1.** Route 1N or S to Route 287 N*: **2.** NJTP, Exit 10 to Route 287 N*: **3.** GSP South, Exit 130 to Route 1 S to Route 287 N*: **4.** BQE 278 W - Verrazano-Narrows - Route 440S - Outer Bridge Crossing - 287 N*
***Route 287 N or S:** to route 527S (Exit 6, Easton Ave.) towards New Brunswick. Pass 7 traffic lights. On the 8th traffic lights make a right onto Franklin St. On 2nd traffic light, make right onto Hamilton St. Take the first right onto Francis St, the school is on Francis St

# హైదరాబాదు లేఖ – మార్చి 1997

చలికాలం అయి ఎండలు క్రమంగా ముదురుతున్నాయి. రాష్ట్ర ఉప ఎన్నికలలో చంద్రబాబు విజయం సాధించి రాజకీయంగా బలపడ్డాడు. పంజాబ్ ఎన్నికలలో అకాలీ–బి.జె.పి. కూటమి ఘనవిజయం సాధించింది. ఇక్కడ కాంగ్రెసు, కమ్యూనిస్టు, బి.జె.పి., జనతాదళ్ పార్టీలు అంతరించిపోయాయి. బోఫోర్స్ భోక్తల పేర్లు–పదేళ్ళతర్వాత–బయటకు వస్తున్నాయి. సోనియాగాంధీ కుమార్తె ప్రియాంక వివాహం ఇండియాలో అతిపెద్ద రాజకీయవార్త!! రోజుకు నాలుగు గంటలకు తగ్గకుండా రాష్ట్రంలో విద్యుత్‌కోత మళ్ళీ విధించారు (వీరు ఇలాంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో విదేశీ పారిశ్రామికవేత్తలను పెట్టుబడులకై ఆహ్వానాలు పంపుతున్నారు.) గోదావరిజిల్లాలో చమురుబావిలో మళ్ళీ మంటలు రగిలాయి–ఒరిస్సాలో ఒక భక్తిసమ్మేళనంలో జరిగిన అగ్నిప్రమాదంలో కొన్ని వందలమంది భక్తులు సజీవదహనమైనారు. ఆల్‌మట్టి డామ్ నిర్మాణం జూన్ నెలనాటికి పూర్తి అవుతుందని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. అంటే ఆతర్వాత ఆంధ్రరైతుల నోట్లో మట్టిపడుతుంది–ఐనా రాజకీయ స్వార్థంతో దేవెగౌడ–చంద్రబాబు ఆంధ్రులను గూర్చి పట్టించుకోకపోవటం విచారకరం. విజయవాడ వంగవీటి రత్నకుమారి కాంగ్రెసుపార్టీ వదిలిపెట్టి తెలుగుదేశంలో చేరింది.

రాజస్థాన్ ఎసెంబ్లీలో బి.జె.పి. తనమెజారిటీ నిరూపించుకుంది. ఐతే ప్రజాస్వామ్యం అపహాస్యంపాలైంది. హైదరాబాదుకు సమీపంలో 'శిల్పారామం' అనే హస్త కళాకేంద్రం వెలిసింది. అందులో తరుచూ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. సంక్రాంతి సంబరాలు చాలాబాగా జరిపారు. ఉగాదికి కూడా కార్యక్రమాలు రూపొందిస్తున్నారు. ఇటీవల కొత్తగా వెలిసిన కల్కి భగవాన్ అవతారంపై తీవ్రవిమర్శలు బయలుదేరాయి. పుట్టపర్తికి జపాన్‌నుండి ఒకభక్తబృందం వచ్చింది–వారి నాయకుడు కూడా అవతారపురుషుడేనని ప్రకటించి లోనికి ప్రవేశించాలని ప్రయత్నిస్తే పుట్టపర్తి పోలీసులు అనుమతిని ఇవ్వలేదు. (వీరు జపాన్‌లోని నిషిద్ధ శక్తిఓమ్ సంస్థకు చెందినవారు.)

నగరంలో లుంబినీ బౌద్ధ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఎందరో బౌద్ధ భిక్షువులు ఇందులో పాల్గొన్నారు. తీవ్రవాదుల కార్యకలాపాలు పెచ్చుపెరిగాయి. చలనచిత్ర పరిశ్రమ తన పవిత్రతను రోజురోజుకూ కోల్పోతున్నది. హింస–ఎక్స్‌పోజిషన్‌లు ప్రధానాంశాలుగా ప్రజల బలహీనతలను సొమ్ము చేసుకోటానికి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల డబ్బింగుచిత్రాల జోరు పెరిగింది. అగ్రనటులందరూ వెనుకబడ్డారు. కొత్తవారికి స్థాయిలేదు. మురళీమోహన్ ఒక డబ్బింగుచిత్రం హక్కులు తీసుకుని కోట్లుకోల్పోయాడు. ఇదీ పరిశ్రమ దుస్థితి.

మద్రాసులో జయలలిత జైళ్ళచుట్టూ తిరుగుతున్నది. వందలకోట్లు ఖరీదైన ఆమె ఆస్తులు జప్తుచేయబడ్డాయి. నిన్నటివరకూ 'అపర చాణక్యుడు' అని ప్రశంసింపబడ్డ పి.వి. నేడు 'దేశ విధ్వంసకుడు' అని స్వంత పార్టీ వారిచేతనే రోజూ తిట్టబడుతున్నారు. దేశంలో రాజకీయ పరిణామాలు చాలా త్వరితంగా జరుగుతున్నాయి. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు పరస్పరం కలహించుకుంటున్నాయి. గుజరాత్‌లో వాఘేలా తిరుగుబాటుతో బి.జె.పి. అప్రతిష్ఠపాలైంది.

రాజ్యలక్ష్మీ ఛారిటబుల్ ట్రస్టు శ్రీమతి వి.ఎస్. రాజ్యలక్ష్మి స్థాపక అధ్యక్షురాలుగా హైదరాబాదులో పెద్ద ఎత్తున ప్రారంభించారు. తిక్కవరపు రామిరెడ్డి సంస్మరణ సాహిత్యోత్సవాలు నెల్లూరులో భారీగా జరిపారు. బెజవాడ గోపాలరెడ్డిగారు రామిరెడ్డిగారి అల్లుడు. ఈ సందర్భంగా 'కవిత్రయ' ఎవార్డు ప్రకటించారు. నెల్లూరువెళ్ళి ఈ పురస్కారం అందుకున్నారు. తొంభై సంవత్సరాలు దాటినా గోపాలరెడ్డిగారి వయస్సు నవయవ్వనంతో తొణికిసలాడటం అదృష్టం!!

నెల్లూరులో ప్రముఖ రచయిత మరుపూరి కోదండరామిరెడ్డి, ప్రముఖనటుడు షణ్ముఖ ఆంజనేయరాజు, ప్రసిద్ధ బుర్రకథ కళాకారుడు పద్మశ్రీ షేక్‌నాజర్ కన్నుమూశారు.


దర్శకుడు రాఘవేంద్రరావు నేతృత్వంలో "అన్నమయ్య" చలనచిత్రంగా రూపొందింది. (లోగడ శాండిల్య, జంధ్యాల, ఆత్రేయ వంటివారు ఎందరో ప్రయత్నించి విరమించారు.) దర్శకుడుగా (చిన్నబ్బాయి) కె.విశ్వనాథ్ వైఫల్యం తెలుగు కళాప్రియులకు చాలా విచారకరమైనవార్త!! వంశీవారి సినీ అవార్డుల ఉత్సవం కిన్నెరవారి ఘంటసాల జయంతిఉత్సవాలు, అభినందన భవాని, ఘంటసాల ఫోటో ఎగ్జిబిషన్ ప్రేక్షకుల మన్ననలను అందుకున్నాయి. 'తానా' జూలై సభలకు అప్పుడే సన్నాహాలు మొదలైనాయి. సౌమిత్రి–యార్లగడ్డ వంటి కళాకారులు మళ్ళీ అమెరికా తెలుగువారిని దర్శింపబోతున్నారు.

గుడివాడవద్ద కలవపూడి అనే కుగ్రామం ఉంది. అక్కడ విశ్వేశ్వరస్వామి కళ్యాణోత్సవాల సందర్భంగా "శ్రీదేవీ విజయం" అనే సాంస్కృతిక ఆధ్యాత్మిక ప్రదర్శనను నిర్వహించాము. అక్కడికి ఎన్.టి. రామారావు, అక్కినేని గార్ల జన్మస్థలాలు చాలాదగ్గర–కూచిపూడి అగ్రహారం కూడా ఆ సమీపంలోనే ఉంది. ఐతే ఈప్రాంతం కళాకారులంతా పట్టణాలకు వలసపోతున్నారు. గ్రామాలు కళావిహీనంగా మారుతున్నాయి.

నగరంలో ఆటోసమ్మెలు, బంద్‌లు, ఎన్ కౌంటర్లు, సుదీర్ఘమైన కరంట్‌కోతలు–ఇవన్నీ జన జీవనంలో భాగంగా మారిపోయాయి.

ఈ ఉత్తరం మీరు చదివేనాటికి దాసరి నారాయణరావు గారి నేతృత్వంలో బొబ్బిలి పులి, చార్మినార్ అనే పత్రికలు రాబోతున్నాయి. ఉదయం(దిన) శివరంజని (సినిమా–వార) పత్రికలు మళ్ళీ ప్రారంభించబోతున్నాయి. వివరాలు మళ్ళీవ్రాస్తాను. వచ్చేనెల కలుసుకుందాం. అందాకా సెలవు. ప్రేమతో

**మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్**, 2-2-647/132 బి, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాదు–500013.



# మెఱపులు : విద్యాలయములు

– వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ

ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన క్రొత్తలో– అనగా, సుమారు ఏబది సంవత్సరాల వెనుక – మొదటి అధ్యక్షుడు, ఉన్నత విద్యావంతుడు, శ్రీ బాబు రాజేంద్రప్రసాద్ ఆంధ్ర విశ్వవిద్యాలయం బహిరంగసభలో ఉపన్యసిస్తూ "మన విద్యావిధానం సంస్కరించవలసి ఉన్నది" అని గంభీరంగా వక్కాణించారు. అదే ధోరణిలో శ్రీ రాధాకృష్ణన్ మొదలయిన పూజ్యులు నిరవధికంగా స్నాతకోపన్యాసాలలోను మిగత సందర్భాలనేకములోను మాట్లాడుతూ వచ్చారు. నాకు విద్యారంగంతో దగ్గరి సంబంధం ముప్పదియేండ్లకు పైగా ఉండబట్టి, ఈవిషయం ప్రత్యేకంగా నాలో గుగుసలాడుతూ, నా అభిప్రాయాలను వెలిబుచ్చటానికి ప్రేరేపించింది. ఆ ప్రేరేపణకు ఒక బలవత్తరమైన కారణం క్రమంగా మన విద్యాలయాలు సన్మార్గ సంస్కరణలకు నోచుకోకపోగా, వాటికి జాతీయజీవనంలో గల స్థానం దిగజారుతున్నట్లు నాకు భయంకల్గుతోంది. ఇది అతి సాహసవంతమైన ప్రారంభవాక్యంగా మీకు తోచవచ్చును.

తొలుదొల్తగా విద్యాలయాల ప్రయోజనం ఏమి అని చర్చించుదాం. ఇది నాల్గువిధాలుగా నిర్వచించవచ్చును.

ఒకటి : విద్యార్థులకు విజ్ఞానం కల్గించటం. ఒక్క విద్యార్థులకే కాదు, ఉపధ్యాయులలో ఉన్న విజ్ఞానస్థాయిని ఉత్తమతరంగా పైకెత్తటం కూడ విద్యాలయాలలో జరగవలసిన ప్రక్రియయే. నిజానికి, ఈ అభివృద్ధి కలగకపోతే, విద్యార్థులకు దక్కే విజ్ఞానం వైశాల్యం, లోతు నీరసిస్తాయి. విజ్ఞానం క్షణక్షణము విస్తృతిస్తోంది. దాని విరివి ఊహించటమే ఎంతో శక్తి ఉంటే కాని వలనుకాని పరిస్థితి యేర్పడుతున్నది. అందువలన ఇంకా మొదటి మెట్లమీద నట్టుతున్న విద్యార్థులకు విజ్ఞానం సరియైన మోతాదులో గల్గవలెనంటే, అది అబ్బజేసే నిమిత్తమాత్రులైన ఒజ్జలు తమవిజ్ఞానం విపులీకరించుకుంటూ ఉండాలి. దీనినే పరిశోధన అని (రీసెర్చి) మనం సాధారణంగా పేర్కొంటాం.

విద్యాలయాల రెండవ ఉద్దేశ్యం : విద్యార్థులలో విజ్ఞానార్జనయెడ కౌతూహలం కల్గచేయాలి. కేవలం బాగా చదువుకొనవలెనన్న అభిలాషను పెంపొందించటమే కాదు, "ఇదియేమి, యిది యిలా ఎందుకు ఉన్నది, అలా ఎందుకు ఉండకూడదు, దీనికి ప్రతిగా ఏమేమి ఊహించవచ్చును, ఈ అనుకూల ప్రతికూల–అంశాలలో దేనికి ఎంతవిలువ, అవి సమన్వయించి, తూచి, తుదకు ఏతీర్మానం చేయాలి, ఈ విషయంలో ఇతరులు ఇంతకుముందే ఎలా నిర్ణయించారు"– ఈ విధమైన జిజ్ఞాస చేయటంలో అపేక్ష కలిగించాలి. విద్యాలయాలు నిల్చిన నీటి చెరువులు కాదు, ప్రవహించే నదీమతల్లులుగా సొంపొందాలి. అపుడే వాటి ధ్యేయం ఉన్నతరీతిని పరిమళిస్తుంది.

ఇది అంత సులభసాధ్యంకాదు. ఉపాధ్యాయుడు విద్యార్థిని ప్రోత్సహించాలి. ప్రశ్నలువేయమని. ఎప్పుడు గంటకొడతారా బైటపడతానని, కాలపురుషుణ్ణి ప్రార్థించే పంతుళ్ళకిది రుచించదు. ఒక చిన్న ఉదాహరణ– హాస్యంకోసంకాదు, నిజంగా జరిగినదే. ఒక విద్యార్థి "సార్, క్రాసడ్ చెక్కు అంటే ఏమిటండి" అని అడిగాడు. ఉపన్యాసకుడు వెంటనే "అసలు చెక్కు అంటే తెలిసినట్లు, క్రాసడ్ చెక్కుట క్రాసడ్ చెక్కు, కూర్చో" అని గదమాయించాడు. ప్రక్క విద్యార్థులు పక్కుననవ్వారు. ఆ కుఱ్ఱవానికి ఇక ప్రశ్నలువేసే ఉత్సాహం సాహసం ఎలా వస్తాయి? ప్రక్కవారుకూడ "క్రాసడ్ చెక్కు ఏదయితేయేం, మనకెందుకులే" అన్న పిరికి భావానికి లోనవుతారు. ఇది చిన్నక్లాసులోకాదు, బి.కాం. క్లాసులో జరిగిన సంఘటన.

ఎదుర్కొనవలసిన ప్రశ్న ఇంతకన్న కష్టతరమైనదికూడ కావచ్చును. ఉత్తముడైన ఉపధ్యాయుడు దానికి భయపడక, "అది తెలిసికొని మీకు చెవతాను" అనగల వినయంకల్గి ఉండాలి. "విద్యావినయసంపన్నుల" ను గుఱించి భగవద్గీతలో (5వ అధ్యాయం, 18వ శ్లోకం) నిరర్థకంగా చెప్పలేదు. విద్యకు కావలసినది వినయసంపద. ఈసత్యం క్రింద పేర్కొన్న నాల్గవ అంశం సందర్భంలో తిరిగి జ్ఞప్తికి తెచ్చుకుందాము.

మూడవ ధ్యేయం పైదానికి కొంచెం సన్నిహితమైనదే; విద్యాలయాలు కేవలం విజ్ఞానం పెంపొందించే భాండాగారేలేకాక, సాంస్కృతిక దృష్టి ప్రవేశము విద్యార్థులలోను ఉపాధ్యాయులలోను కలిగించగల్గి ఉండాలి. మానవుని జీవనసౌష్టవానికి, సమగ్రతకు కావలసినది ఒక్క విజ్ఞానమేగాదు, ఏదో ఒకశాఖలో విశిష్ట–ఆధిక్యము సంపాదించటమేకాదు, సంస్కృతిపరంగా ఏకొంతో సాన్నిత్యం అవసరం. ఇదిలోపిస్తే బ్రదుకు ఎండుమ్రానువలె ఏళ్ళపొడవుతప్ప చివుళ్ళుపూదుపు కల్గియుండదు. సాంస్కృతిక–ఉత్సాహమన్నది ఎన్నోరంగాలుగా ఉబుకవచ్చును; సారస్వతంలో ప్రావీణ్యం సంపాదించవచ్చును, చిత్రకళలో నైపుణ్యం పొందవచ్చును, శిల్పంలో ప్రయోజకత ఆర్జించవచ్చును, నాట్యంలో నేర్పుకల్గవచ్చును, నటనలో ప్రవేశించవచ్చును. ఈరీతిని తన వృత్తిగతమైన విద్యాశాఖలోనే కాక ఏదో సాంస్కృతికరంగంలో కూడ అధ్యయనం, పరిశ్రమ చేయటానికి తగిన సదుపాయాలు గలిగించవలసిన విధికూడ విద్యాలయాలకు ఉన్నది.

ఇక నాల్గవధ్యేయం, ఒకవిధంగా మిగత అన్నిటికన్న ప్రధానమైనది, విద్యార్థులలో శీలం పెంపొందించటం. ఈపదం సత్–శీలం అన్న అర్థంలో వాడుతున్నాను. పైన పేర్కొన్న ప్రయోజనాలు సఫలమయితే, విద్యాలయం ఆవరణాలు చరించినవానికి–విద్యార్థిగాని, ఉపాధ్యాయుడుకాని–వ్యక్తిగతంగా లాభం, జయం, సంతోషం, పదవి, కల్గుతాయి. ఈ నాల్గవప్రయోజనం సిద్ధిస్తే తనకేకాదు, తనకన్న ఎక్కువగా సంఘానికి దేశానికి అనంత లాభం కల్గుతుంది. అంతేకాదు, అది సిద్ధించనంతవఱకు దేశసౌభాగ్యం నీరసిస్తుంది. ఈఅంశం భారతదేశంపట్ల ప్రత్యేకంగా మనదృష్టిలో పెట్టుకోవలసి ఉన్నది. కారణంకోసం ఎంతోదూరం వెళ్ళనక్కరలేదు. క్రిందటి పార్లమెంటును పరికించండి, ఎందఱు మహానుభావులు లంచగొండితనంవంటి నేరాలమీద పేర్కొనబడ్డారో, ఎందఱు మంత్రులు తమ పదవులనుండి త్రోసివేయబడ్డారో, ఎందఱు "పెద్దల" యిళ్ళలో నోట్లకట్టలు బస్తాలుగా పట్టుపడినాయో, తెలుస్తుంది.

శీలం ఎలా సన్మార్గంలో వృద్ధిచేయాలి అన్నది గడ్డుప్రశ్న. దీనికి ఏ ఒక్క సమాధానం సమగ్రంగా ఉండదు. కొన్ని మార్గదర్శకప్రాయమైన సూచనలు మనవిచేస్తాను. ప్రప్రథమంగా ఉపాధ్యాయులు తమ ప్రవర్తనతో మంచి శీలానికి ఉదాహరణలుగా ఉండాలి. నూరుశాతం అలా ఉండటం ఏ సంఘంలోనైనా అసంభవమే కాని, బహుళశాతంగా వారు సచ్ఛీలులై ఉండాలి. వారిని నియమించి అదుపులోపెట్టే పరిపాలకవర్గం శీలవంతంగా ఉండాలి. ఉపాధ్యాయులు రాజకీయనాయకుల ప్రతినిధులుగా పనిచేయరాదు; వారి ప్రోద్బలంవల్ల విద్యార్థులు విద్యార్జనంవంటి (పైన పేర్కొన్న) ధ్యేయాలకు దూరంగా చరిస్తారు. ఈరీతిని విద్యాలయాలనుండి బైటపడే బృందాలు శీలంలోపించినవై ఉంటాయి. ఇప్పటికే మన పరిపాలకులను గుఱించి సామాన్యమానవునికున్న సందేహ–అపహాస్యాలు అలాగే తరముల పొడుగునా దట్టమవుతాయి. విద్యాలయాలు తమ యుక్తప్రయోజనాలకు దూరమైనకొలది ఆసంఘం, ఆదేశం, సౌభాగ్యవంతంగా ఉండలేదు, ఆర్థికంగా మఱినాలుగుమరలతోను, మఱికొంత విదేశీ–పెట్టుబడితోను విలసిల్లినా.

ఈ శీలంలో ఒక ప్రత్యేకభాగం గుఱించి ఒకటి రెండు మాటలు చెప్పాలి. విద్యాలయాలనుండి బైటపడినవారు క్రమంగా ప్రభుత్వంలో పదవులను పొందుతారు, ముఖ్యంగా ప్రత్యేక పరీక్షలలో ఉత్తీర్ణులయినవారు. వారికి తమ భావిజీవితంలో ఉండవలసిన గుణాలు, ప్రధానంగా, మూడు. ఒకటి, తమ విద్యాశాఖానైశిత్యం నిలుపుకుంటూ ఉండటం. రెండు, శాస్త్రం ఏమి సూచిస్తుందో

అదే తమ విధినిర్వహణలో శిరసావహించటం. మూడు, పదవికి సాధ్యమైన కళంకమార్గాలను లాభాలను తృణీకరించి, తమ చేతులలో పెట్టబడిన కార్యాలను సచ్ఛీలంతో, దేశక్షేమమే గురిగా పెట్టుకొని, నిర్వర్తించటం. ఈ మూడుగుణాలు ఎందఱిలో ఎంతవఱకు ఈనాడు ఉన్నాయో మీరే ఊహించుకొనండి. (యన్.ఆర్.ఐ.లు ఇండియాకు వెళ్ళినప్పుడు ఊహించరాని "కథ" లవంటి వాస్తవ-ఉదంతాలు ఎన్నో వినియుంటారు.) ఇంతకుముందు ప్రస్తావనచేసిన "వినయ" సంపద అన్నది వీరందఱిలో విరివిగా పెరగాలి, ధనసంపదకు బదులు.

ఈమధ్య నేను హైదరాబాదు వెళ్ళినప్పుడు, టి.వి. వారు నన్ను కలిసికొని కొన్ని ప్రశ్నలు వేశారు. (ఆ సమావేశం తెరమీద చూపారు.) నా వృత్తిగతమైన విషయాలటుంచి, నాకు ఆశ్చర్యం కల్గించే ఒకప్రశ్న అడిగారు, "ఈ రోజులలో విద్యార్థులు డిగ్రీ తీసికొన్న మరునాడే, తటాలున భాగ్యవంతులు కావాలని తపన పడుతున్నారు, ఏమంటారు" అని. అలాంటి దృక్పథం వెనుకటి రోజులలో ఉండేదికాదు. డిగ్రీ వచ్చిన పిదప ఎంతో కేంద్రీకృతమైన పరిశ్రమ చేయాలి, తగిన పూర్ణఫలితం రావటానికి. మఱి యీనాడు పిల్లల తలపులింతగా ఎందుకు మార్పుచెందాయా అని దీర్ఘంగా ఆలోచించాను. అన్ని సాధ్యమైన కారణాలలోను "ఉదాహరణ" అన్నది ప్రముఖంగా నాకుతోచింది. తమ ఉపాధ్యాయులు ఏదోవిధంగా డబ్బు చేసికొనటం–ఒక్కొక్కప్పుడు తమ ప్రధానవిధిని (అధ్యాపనను) విస్మరించి–తాము తమ మూడేండ్ల లేక అయిదేండ్ల విశ్వవిద్యాలయ దినాల్లో అనుక్షణము చూసి ఉన్నారు. పోనీ విద్యాలయాలకు బైటిప్రపంచంలో మనుజులతీరు ఎలా ఉన్నదా అని చూస్తే, అదికూడ ఇంతకన్న దారుణంగా వారికి గోచరమవుతున్నది. విద్య, పరిశ్రమ, శీలంకన్న మిగతమార్గాలు ధనార్జనకు అధికంగా దోహదమిస్తున్నాయని, తక్షణ ధనార్జనం చాల ముఖ్యమైన కార్యమని, సందేశం వారికి ప్రతినిముసం హత్తుకుపోతున్నది. ఈ దుస్థితిని తొలగిస్తేకాని వారి దృక్పథంలో మంచి మార్పురాదు.

మన విద్యాలయాల పరిస్థితి ఎంతకు జారినదంటే, వారు ఇచ్చే డిగ్రీలవిలువను, విశ్వశనీయతను వారే తృణీకరిస్తున్నారు. బి.ఏ., బి.కాం. లలో మొదటి తరగతిలో ప్యాసు అయినవారికి యం.ఏ., యం.కాం., యం.బి.ఏ. క్లాసులలో ఆ మార్కులనుబట్టి ప్రవేశం దొరకదు. తిరిగి మఱొక ప్రవేశ పరీక్ష ఒకటి పెడుతున్నారు, ఆవిద్యాలయము డిగ్రీని తృణీకరించి.

ఈమధ్య మఱొకటి విన్నాను. ఉపన్యాసకులుగా అర్హత సంపాదించాలంటే, తుది డిగ్రీ స్థాయినిమించి మఱొక ప్రత్యేక పరీక్షనొకటి సృష్టిచేశారట. ఇది యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ వారి మన్ననతో కనిపెట్టబడిన విచిత్రవిశేషము.

వ్యాసం ముగించేముందు, మనం చర్చించిన విద్యాలయాలు రెండు స్థాయిలలోనివని గ్రహించాలి. ఉన్నత పాఠశాలల వఱకు ఒకస్థాయి, పైన విశ్వవిద్యాలయస్థాయి. ఇక్కడ అక్కడ చిన్నిమార్పులతో ఈవ్యాసం రెంటికి వర్తిస్తుంది. ఒకవిధంగా, కుతూహలం పెంచటం, జిజ్ఞాసోత్సుకతను ప్రేరేపించటం, విద్యాశాఖేతర సాంస్కృతిక ప్రవేశం గల్గించటం, సచ్ఛీలానికి పునాదులువేయటం, ఇవన్ని చిన్న తరగతులలోనే దృఢంగా జరగవలసిన సత్కార్యాలు. విశ్వవిద్యాలయాల పొలిమేరలు దాటినవారే సాధారణంగా ఈనాడు పరిపాలకులవుతున్నారని మనం అనుకున్నా, ఎందఱో మంత్రులు, శాసనసభ్యులు, పార్టీనాయకులు ఉన్నత పాఠశాలతో ఆపి ఆచరణరంగంలో కాలుపెట్టినవారై ఉంటారు, అని మనం గుర్తించాలి. ఇకముందుకూడ ఏకొంత శాతంలోనైనా స్థానిక పరిపాలన స్థాయిలో ఉన్నతపాఠశాలోత్తీర్ణులు ఉండక తప్పదు; వారే క్రమంగా పెరిగి రాష్ట్రస్థాయికి, దేశస్థాయికి ఎగరటం కూడ సహజం. దీనంతటినుండి మనం గమనించవలసిన నీతియేమంటే, ఉన్నతవిద్యాలయాలు కూడ పైనపేర్కొన్న అయిదు ధ్యేయాలను విజయవంతంగా సాధించేట్లు ఉండాలి. మన సంస్కరణదృక్పథం ఒక్క విశ్వవిద్యాలయాలవైపేకాక, అంతకు క్రిందిమెట్లపైకి కూడ ప్రసరించాలి. బహుశ: అక్కడి ఇబ్బందులు ఇంకా ఇరుకైనవేమో!

..........✪


## NU DESIGNS

Where Creativity Blooms!

Parsippany, NJ

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

*Wedding Mantapams
*Distinctive Arches & Props
*New Innovative Fresh Floral Design
*Unique Hall & Stage Decorations
*Custom Silk Floral Designs
*Balloon Arches and Centerpieces
*Customized Gifts


**Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers**

*Unbeatable Wedding & Reception Packages Available*

Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!

Call Malini Chandrasekhar (201) 884-0885




When you journey home, discover the India you've never seen.
India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.
India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.
Srinagar
Delhi
Agra
Jaipur
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha National Park
Nagpur
Orissa
Calcutta
Bhubaneswar
Puri
Bombay
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum
india
Experience the adventure
☐ Yes! Please send me information on the India I've never seen before.
Name
Address
City
State
Zip
Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112
Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (3)

## రాయప్రోలు సుబ్బారావు

–డా. కల్లూరి శ్యామల, **New Delhi**

సాంప్రదాయ కుటుంబంలో జన్మించి, భావకవిత్వ యుగానికి బాటలు వేసి, దేశభక్తి గీతాలతో జాతిని ఉద్రూత లూగించి తనదైన ప్రత్యేకమైన శైలితో తెలుగు సాహిత్య సీమ తనకు తనొకచిరస్మరణీయమైన స్థానాన్ని ఏర్పరుచుకున్న కవి శ్రీరాయప్రోలు. వీరి జననం వెదుళ్ళపల్లి అనే కుగ్రామంలో 1892లో జరిగింది. వైదిక సంప్రదాయాల మధ్య పుట్టి పెరిగిన శ్రీరాయప్రోలువారు తన వ్యక్తిత్వంలో వైదిక సంప్రదాయాల పట్ల గౌరవంతోపాటు వ్యవహారిక భాషోద్యమం ప్రభావం వల్ల క్రొత్త ప్రయోగాల పట్ల స్వేచ్ఛావాదం పట్ల మక్కువను కూడ పెంపొందించుకున్నారు. తెలుగు సాహిత్యానికి 20వ శతాబ్దంలో యుగకర్త లెవరు అన్న వాదోపవాదాలు ఒకప్పుడు తెలుగు సీమలో బహుముఖంగా జరిగాయి. సాంఘిక సంస్కరణోద్యమాలని, వ్యవహారిక భాషా వుద్యమాన్ని విస్తృతంగా విస్తారంగా ప్రచారం చేసిన గురజాడ యుగకర్త అని కొందరంటే, ఆధునిక కవిత్వానికి తదనంతరం విప్లవ కవిత్వానికి పితామహుడై జాతిని విస్తృతంగా ప్రభావితం చేసిన శ్రీశ్రీని యుగకర్తగా కొందరు భావించారు. ఈ రెండు వాదాలకి సమన్వయంగా పాత సంప్రదాయాలని గౌరవిస్తూ క్రొత్త వాటిని ఆహ్వానించి ప్రత్యేకతని సంపాదించుకున్న రాయప్రోలు వారు యుగకర్త అన్నవారు కూడా వున్నారు. ఈ వాదోపవాదాల జోలికి వెళ్ళకుండా రాయప్రోలు వారి కవిత్వం విశిష్టతని పరిశీలించడం ఇక్కడ ముఖ్యోద్దేశం.

వీరి కవిత్వంలో కొట్టవచ్చినట్టు కనిపించే కొన్ని ముఖ్య లక్షణాలను గూర్చి ఇక్కడ పరిశీలిద్దాము. వీరి రచనలలో ముఖ్యమైనవి, జడకుచ్చులు, రూప నవనీతము (నాటిక) మిశ్రమంజరి, కష్టకమల, ఆంధ్రావళి తృణకంకణము, లలిత, స్నేహలత, తెనుగుతోట, రమ్యాలోకం, వనమాల, మాధురీ దర్శనం, కన్నెపాటలు మొదలైనవి. దేశభక్తి, తెలుగుతనం, తెలుగు భాషాభిమానం, తెలుగు పండుగలు, తెలుగు సంప్రదాయాలు, తెలుగు భోజనం వీటిపట్ల మక్కువ–భావక్విత్వ ప్రభావంతో స్వేచ్ఛా ప్రియత్వం, స్నేహలత, కష్టకమల వంటి కావ్యాల ద్వారా సాంఘిక దురాచారాల ఖండన, వైదిక వాఙ్మయం పట్ల గౌరవం, ప్రాచీన కవుల పట్ల మక్కువ, భక్తి, ప్రకృతి ఆరాధన స్త్రీలపట్ల గౌరవాభిమానాలు, అమరిన శృంగారం మొదలైనవి వీరి కవిత్వంలో విశిష్టంగా కనిపించే అంశాలు.

మొదట చెప్పుకోవలసింది తెలుగు భాషపట్ల వీరి మక్కువ:

ఏప్రఫుల్ల పుష్పంబుల ఈశ్వరునకు
పూజ సల్పితినా ఏను పూర్వమందు
కలదయేని పునర్జన్మ కలుగుగాక
మధుర మధురంబైన తెలుగు మాతృభాష!

అని ఈశ్వరునకు ప్రార్థిస్తారు. ప్రతి తల్లీ ప్రపంచంలో ఏ మూల వున్నా ఈ పద్యాన్ని తెలుగు బిడ్డలకి నేర్పించాలి. తెలుగు భాష ఔన్నత్యాన్ని గుర్తించేలాగా చెయ్యాలి. ఇలాంటి పద్యాలు ఆరోజుల్లో రాయప్రోలు, విశ్వనాధ, తుమ్మల లాంటి కవులెందరో రాశారు. 'పుస్తకము' అనే ఖండికలో

నిండాఱి బాఱు అఖండ గోదావరిన్
దాగిన చాళుక్య నాగరికత,
పాడైన పెనుకోట గోడల దీర్ఘ ని
ద్రలు వోవు కాకతి ప్రాభవమ్ము,
పల్లెపదాల జీవమ్ము నిల్పికొన్న ప
ల్నాటివీరుల రక్తనాళ పటిమ
కడలేక ఏడ్చు తుంగా భద్ర కెరటాల
మణగిన రాజ్య సామ్రాజ్య భరము
హృదయములు విన పలుకక చదువు చెప్పు
పుస్తక తపస్విని తెనుంగ పూల పొదల
నిలిచి సేవాశుకమ్ములన్ పిలిచి పిలిచి
తిరుగ పాడించుగాత జాతీయగీతి!

అని తెలుగు జాతి గత వైభవాన్ని కీర్తించారు. ఇదేరకంగా సాగిన వీరి మరో రచన 'అమరావతీ పట్టణమున బౌద్ధులు విశ్వవిద్యాలయములు స్థాపించునాడు' అని మొదలు పెట్టి, 'చావలేదు, చావలేదు ఆంధ్రుల మహోజ్వల చరిత్ర', 'హృదయములను చీల్చి చదువుడో సదయులార' అని ఉద్రూతలూగించే ఉత్తేజంతో ప్రభోదిస్తారు. ఆరోజుల్లో ప్రతి నాలుక మీద తాండవ మాడిన మరో గీతాలు వీరి దేశభక్తి గేయాలు:

ఏ దేశమేగినా, ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనినా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీజాతి నిండు గౌరవమ్ము!

ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగ బలమో
జనియించినాడవీ స్వర్గ ఖండమున
ఏ మంచిపూవులన్ ప్రేమించినావో
నిను మోసెనీ తల్లి కనక గర్భమున!

ఎప్పుడు చదివినా, అప్పుడే మొదటిసారి విన్నంత ఆనందం! 'ఈ దేశం నాది, ఈ తల్లి కనక గర్భంలో నేను పుట్టానంటే, పూర్వ జన్మలలో మంచి పువ్వులను ప్రేమించి వుంటాను.' మంచి పువ్వులను ప్రేమించటం, సౌందర్యారాధన, సుందర పుష్పాలతో భగవదారాధన, తద్వారా ఈ పుణ్య భూమిలో పుట్టడమనే ఫలం – నాలుగు లైన్లలో నిబిడి కృతమైన ప్రగాఢమైన కవి భావన. ఇలాంటి కవులను కన్న తల్లి గర్భము మరి కనక గర్భం కాదూ! తెలుగు నాడును ఎంత అందంగా వర్ణించారో చూడండి:

'నందనోద్యాన సౌందర్యమునెగవోయు
గోదావరీ ముఖాన కోనసీమ,
సుఫల సంపత్సు సురభియై మెరయు కృ
ష్ణారస శ్యామ గుంటూరు సీమ,
ధవుని పోరి, కదల్చి, కలన నేరిమి గెల్చి
మీరిన జాణ నెల్లూరు సీమ,
ఆంధ్ర దిగ్జయ పతాకాలం కృతమైన
రతనాల అంగడి రాయసీమ,
నేల నాలుగు చెఱగుల నిగ్గుదేలె
రాణ సూయణమై తెలంగాణ రేఖ'

సౌందర్యము, సంపద, శౌర్యము, స్ఫూర్తి కలగలసి పోయిన సీమ తెలుగు సీమ. మరి తెలుగు భోజనానికి వస్తే చెప్పే అక్కరలేదు. ఇంటికి వచ్చిన అతిధికి భూకామందు భార్య వడ్డిస్తున్నది.

క్రొత్త సాంబారు కారముల్ కొసరి కూర
పైర వంకాయ తాలింపు దోర వేపు
కందిపప్పు కమ్మదనాలు చిమ్ముచుండ
ఇంటగాచిన కప్పురము వంటి నెయ్యి
జిడ్డు మీగడ గట్టిన గడ్డ పెరుగు!

'టోన్డ్ మిల్క్' పాలతో పెరుగులతో పెరిగే మన పిల్లలకి ఈ మీగడ కట్టిన గడ్డ పెరుగు కమ్మదనం ఈ వర్ణనలో తెలియాల్సిందే! ఇలాగే తెలుగు నాట కనిపించే ఆటలు, ఆచారాలు, నోములు, వ్రతాలు గురించి 'కన్నె పాటలు' అనే పాటల పుస్తకంలో చక్కగా గానం చేశారు. 'చుక్క', 'చెమ్మచెక్క', 'కోలాటము','పరిమళ్ళు', 'గౌరీపూజ', 'సరస్వతి', 'వరలక్ష్మీ వ్రతం', వీటిలో కొన్ని పాటలు.

ప్రాచీన కవిత్వం పట్ల, వైదిక వాఙ్మయం పట్ల వీరికి అపరిమిత మైన గౌరవం వుందని వీరి భావాల్లో, రచనల్లో కనిపిస్తుంది. 'రమ్యాలోకం'లో ఒకచోట:

'ప్రాతవయినంతనె త్యజింపరు, నవీన
మయిన మాత్రాన వరింపరు ప్రియములై స
హృదయ సేవ్యమానములైన వెల్ల స్వీక
రించి భావాంబర మలంకరింతురర్థి.'

ప్రాత క్రొత్తల ప్రమేయం లేకుండా, సత్కవిత్వాన్ని అందరూ స్వీకరించి ఆమోదించాలని వీరు అభిప్రాయ పడ్డారు.

అయితే కావ్య దృష్టిని గౌరవిస్తూనే, క్రొత్త ప్రయోగాలు చేయాల్సిన అవసరాన్ని, కవులకు స్వేచ్ఛ నివ్వాల్సిన అగత్యాన్ని గుర్తించి తాను స్వయంగా వ్రాసిన కవిత్వంలో, క్రొత్త బాటలకు పునాదులు వేశారు. చెవులకింపైన కవిత్వం రాయడమే కవికి పరమార్థమని, అలా రాసే సమయంలో సంధులు విసంధులైనా భాషా ద్రోహం కాజాలదని కూడ వీరు అభిప్రాయ పడ్డారు. భావ కవి భాషకి సేవకుడు కాని, భాషాద్రోహి కాడు అని విశ్వసించిన కవి శ్రీరాయప్రోలు.

చెవికి చక్కెర పాటయ్యె, చవికి చెలిమి
మురిపెముల మూటయ్యె, చిత్తమునకు ముదిత
ముద్దులాటయ్యె, లాలించి పొత్తుగను ప్ర
సన్న కావ్య మానందాభిసారిక వోలె (రమ్యాలోకం)

కవిత్వ మనోరంజకంగా వుండాలని, జుగుప్సని కలిగించ కూడదనీ వీరి అభిప్రాయం. ఇంతే కాదు, కరుణ, శృంగార రసముల మీద వెలసిన కవిత్వం, మనోల్లాసాన్ని కలిగిస్తుంది. కవిత్వం యొక్క పరమావధి ఆనందాన్ని కలిగించడమే!

అయితే సామాజిక దృక్పథంతో కూడ వీరు కొన్ని రచనలు చేశారు. స్నేహలత, కష్టకమల వీటిలో కొన్ని ఖండికలు పరాయి పాలన క్రింద అణగారిపోతున్న భారత భూమి గురించి స్నేహలతలో:

కంచె తీసి త్రోవలు చేయు వంచకులను
తెలియగా లేడు తోట నేవలన గాచు
పరుల సారకుండ కంచె కాపాడవలయు

అంటూ, భారత పరతంత్ర స్థితిని వర్ణించి తర్వాత జరిగిన పోరాటాన్ని కూడా వర్ణించారు. ఒకచోట వరకట్న దురాచారానికి బలిఅయిన అబల గురించి వర్ణించారు. స్నేహలతలోనే కులతత్వాన్ని వలదంటూ,


కాలే కడుపుకి గరిటెడు గంజీ,
జారే సిగ్గుకు మూరెడు పాత
ఎల్లరకందే చల్లని రోజులు
వెలిసే విధమును వెదకండి!

అని స్ఫూర్తినిచ్చే కవితలు రాశారు. తర్వాత చెప్పుకో వలసిన అంశం స్త్రీల పట్ల వీరి కవిత్వంలో కనిపించే గౌరవాభిమానాలు. ఒక తండ్రిలాగ, గురువులాగ స్త్రీని వాత్సల్య దృష్టితో చూసే మానవీయత కనిపుస్తుంది కూడా! నాయికల రూపురేఖలని వర్ణించడానికి అలంకార శాస్త్రాల జోలికి వెళ్ళలేదు. కళ్ళ ఎదుట కనిపించే సజీవ సౌందర్య మూర్తులని చూస్తే చాలు అని ఒక చోట చెప్పారు. వీరి నాయిక సహజ సౌందర్య మూర్తులే కాదు కొండొక చోట కష్టజీవులు గూడ!

'అడుగులు బొబ్బలెత్త వదనాంచలమందున చిన్కు చెమ్మటల్ మడుగులు గట్ట' వీరి నాయిక కాలినడక వెల్తూ కనిపించే కష్టజీవి. ఏ కష్టాలు లేని సౌందర్యమూర్తిగా స్త్రీని వర్ణించినపుడు కూడ ఎక్కడా అసభ్యత, అశ్లీలం కనిపించదు. మేకప్పులు లేని సహజ సౌందర్యంతో విరాజిల్లే అచ్చమైన తెలుగు పల్లె పడుచులు వీరి నాయికలు 'తెలుగు తోట'లాంటి కావ్యఖండికల్లో.

వీరి వర్ణనల్లో కూడ ఎక్కడా శృంగారం శృతి మించదు. విరహ శృంగారం అమలిన శృంగారం వీరి రచనల్లో కనిపించే శృంగార రసంలో ప్రధానాంశాలు. వీరి రచనలలో భార్యాభర్తల అనుబంధంలో నిలిచే శృంగారం, రససిద్ధికి ప్రమాణంగా చెపుతారే కాని ఈ నాటి రచయితలలాగ extra marital relationship లోనుండే విచ్చల విడి శృంగారాన్ని కావ్య వస్తువుగా తీసుకో లేదు. గృహస్థ ధర్మాన్ని నిర్వర్తించటంలో చరితార్థత వుందని, అర్ధాంగి సహచర్యం లేకపోతే జీవితానికి పరిపూర్ణత లేదని గాఢంగా నమ్మి, దీన్ని తన కలం ద్వారా ప్రమాణీకరించారు. వీరి దృక్పథంలో స్త్రీ పురుషులు సమానమే కాదు, కొన్ని సందర్భాలలో స్త్రీ పురుషుని కంటె వున్నతురాలని కూడ భావించారు. ఈ భావం వీరి అమలిన శృంగార సిద్ధాంతానికి పునాది రాయి. గువ్వజంటలలో, ఆవుదూడలలో, స్నేహితుల మైత్రిలో అడుగడుగునా దర్శించిన విశ్వప్రేమ సిద్ధాంతం అనేక చోట్ల వీరి కవిత్వంలో ప్రతి ఫలించింది.

ఈ విధంగా 20 వ శతాబ్దపు తొలిరోజుల్లో వీరు తెనుగుల కవిత్వ గతికి ఒక క్రొత్త దారిని తెరిచి ఒక కొత్త స్ఫూర్తిని కలిగించారు.



# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)

EXPERTISE ON ESTATE TAXES

140-14 Laburnum Avenue
Flushing, NY 11355

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations


# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# క్రిస్మస్ డే - క్రిష్ణా జ్యూవెలర్స్

– రాధిక శాస్త్రి, Princeton Junction, N J.

ఆరోజు ప్రేమలత ఇంట్లో పార్టీ. వాళ్లపాప పియానో రిసైటల్ ప్రోగ్రామ్ అది. చాలామంది చెప్పిన టైమ్‌కి వచ్చికూర్చుని కబుర్లలో పడ్డారు, ఆనవాయితీగా ఆలస్యంగావచ్చే మిగిలినవారి కోసంచూస్తూ.

"జానకిగారూ–కంగ్రాట్యులేషన్స్." అన్నారు దశరథంగారు. అందరూ ఆవిడవైపు తిరిగి చూస్తున్నారు కతూహలంతో. జానకిగారు జీవనరాగంలో నూతన పదవినధిరోహించబోతున్నారు త్వరలో అత్తగారిగా.

"పాపం ఆ అబ్బాయికి పేరూ ఊరూ లేదాయేం? జానకిగారల్లుడు అని అంటున్నారందరూ"–ఆవిడపై జోకులు విసుతున్నారొకాయన వెనకవరసలోనుండి.

"నువ్వేమి అనుకున్నా లాభంలేదు చిట్టితల్లీ. నిన్నిలా ఏడిపిస్తూనే ఉంటాను పెళ్ళయ్యేవరకూ. ఉడుక్కోడాలు లేవు." అంటున్నారొకరు కాబోయే పెళ్ళికూతురి ప్రక్కన కూర్చుని చనువుగా.

ఇంతలో పార్వతివచ్చి చక్రాయుధంవంటి వార్తను అందరి మగవారికీ వినబడేటట్లు ప్రకటించారు "క్రిష్ణా జ్యూవెలర్స్" వారు నగలను క్రిస్మస్‌రోజు మధ్యాహ్నం ఒక స్నేహితురాలి ఇంటిలో డిస్‌ప్లే చేయబోతున్నట్లు. ఆవార్త వినీ వినగానే ఒకరిద్దరు మగవారు తమ ప్యాంట్ పాకెట్స్ లో వాలెట్లని గట్టిగా పట్టుకున్నారు ఆచక్రం తమపైకేమి వస్తుందోననే భయంతో తమ భార్యలకేసి బెదురుతూచూస్తూ.

పార్టీ పూర్తయి వచ్చేసేముందు ప్రక్కకు పిలిచి జానకిగారన్నారు "క్రిష్ణప్రియా– క్రిస్మస్‌రోజు మాయింటికి లంచ్‌కి రండి" అని. ఈమధ్యే స్వదేశంనుండి తిరిగివచ్చిన నాకు ఒంటరితనం ఇంకా అలవాటు కాలేదు. పిల్లలిద్దరూ ఇంట్లోలేరు ఈయేడు క్రిస్మస్ సెలవలకు. పెద్దగా షాపింగు లేదు వాళ్ళు దగ్గర లేకపోవడంవల్ల. జానకిగారు పిలిచినవెంటనే థాంక్స్‌చెప్పి వస్తామని చెప్పాను.

క్రిస్మస్‌రోజు పన్నెండుగంటలకు వెళ్ళాం జానకిగారింటికి. ఈమధ్యే వాళ్ళ అమ్మాయి పెళ్ళి నిశ్చయతాంబులాలు తీసుకుని వ్రతం వగైరా చేసుకున్నారేమో యింటిముందు గుమ్మానికి పచ్చని మామిడితోరణం, ముంగిట పెట్టిన ముగ్గులతో పెళ్ళికళతో ఉట్టిపడుతూన్నట్టుంది ఇల్లు. దీనికి జోడిగా క్రిస్మస్ కళకూడా పోటీ పడుతోంది. తలుపుపై వ్రీత్, కిటికీలోపల క్రిస్మస్ ట్రీ అనేక జిలుగులతో వెలుగుతోంది. నాకు క్రిస్మస్ పండగ అంటే చిన్నప్పటినుండి కూడా ఒకరకమైన ఆసక్తి ఉండేది. మాక్లాసులో అమ్మాయితో ఒకటి రెండుసార్లు చర్చికికూడ వెళ్ళాను. ఇక్కడికి వచ్చిన తరువాత మొదట్లో ఒకరిద్దరు క్రిస్టియను మతస్తులు మాయింటికి వచ్చి, తమమతంలో గొప్పతనాన్ని గూర్చిచెప్పి, తమమతంలోకి మారుద్దామనుకున్న సంగతికూడ మరిచిపోదు నామనస్సు. సంవత్సరాలు గడిచినకొద్దీ నాకు మనమతంపై గౌరవంఉన్నా, తదితరమతాలపై ద్వేషం ఏమీ ఏర్పడలేదు. ఈమధ్య పి.బి.యస్. లో బిల్ మాయర్స్ ఇంటర్వ్యూ విత్ హ్యూస్టన్ స్మిత్స్ – 'విస్‌డమ్ ఆఫ్ ఫెయిత్' ప్రోగ్రాము చూసిన తరువాత మనకు ఇతరమతాలను గురించి తెలిసినది బహుతక్కువ అనిపించింది. అన్నిమతాల మార్గాలు వేరువేరైనా, చేరాలనుకునే గమ్యం ఒక్కటే! మనవాటిలోకూడ "కోటినదులు ధనుష్కోటిలో" అనీ, "సర్వదేవ నమస్కార: కేశవం ప్రతిగచ్ఛతి" అని అంటాంగదా. కాని మనసా, వాచా, కర్మణా అనం. అంతే.

పిల్లల కోసం చిన్నప్పుడు క్రిస్మస్ ట్రీ, డెకరేషన్స్ వగైరా పెట్టేవాళ్ళం. వాళ్ళకు కొంచెం వయసువచ్చాక ట్రీ వద్దనేవారు. తమకువచ్చే బహుమతులు శాంటాక్లాస్ ఇవ్వడంలేదని తెలిసిపోయింది. ఆ తరువాత మావారు ( మన సంస్కృతి దిగజారిపోతోందని బోల్డు బెంగపడిపోయి!) క్రిస్మస్ గిఫ్ట్స్ అని అనకుండా సంక్రాంతి గిఫ్ట్స్ అని చెప్పేవారు. మా వీక్‌నెస్ తెలుసుకొని మా పిల్లలు వాళ్ళకోరికలను సంక్రాంతి గిఫ్ట్స్ గా పెద్ద లిస్ట్ ప్రకటించేవారు.

క్రిస్మస్ రోజు ముందు తను ఫోనులో మాట్లాడుతూన్నపుడు అన్నాను ఈయేడు క్రిస్మస్‌కి నాదగ్గరలేవని గిరినందినితో. తను వెంటనే "మామ్, వి డోంట్ సెలబ్రేట్ క్రిస్మస్. వై డుయు ఫీల్ దట్‌వే?" అంది. కాని "నలుగురితో పాటు నారాయణా" అన్నట్లు మనం సంక్రాంతి సంక్రాంతినాడు, ఉగాది ఉగాదినాడు, పండుగ జరుపుకోవడంలేదు కదా. దేశం అంతా పండగగా జరుపుకునే థాంక్స్ గివింగ్, క్రిస్మస్ మాత్రమే మనంకూడ జరుపుకుని సరదాగా గడుపుతున్నాం ఆ సెలవుదినాలు స్నేహితులతో. ఈదేశం వచ్చి నివాసం ఏర్పరుచుకుని జీవితం గడిపే మనం ఈ మెల్టింగ్ పాట్ లో ఒక భాగమే. మనం మడికట్టుకు కూర్చుంటే లాభంలేదు. పైగా వెలివేస్తారు ఔట్‌కాస్ట్ అంటూ.

"హాయ్ ఆంటీ రండి." తలుపు తెరిచిన సుచరిత మాటలకు ఉలికిపడినట్టయి, నా ఊహాలోకంనుండి బయటపడ్డాను. "మెర్రీ క్రిస్మస్" అంటూ అడుగుపెట్టాను లోపలికి. జానకిగారింట్లో చాల సందడి కనిపించింది. వారికి సన్నిహితులైన మరొకరెండు కుటుంబాలున్నాయి అక్కడ. భోజనం పసందుగా ఉంది. (జానకిగారికి వంటలన్నీ పార్టీనాటి ఉదయమే చేసే అలవాటు!) వచ్చినవారిలో ఒకాయన మన తెలుగువంటకాలగూర్చి నోరూరేలాగ కబుర్లుచెపుతూ ఉంటే నిజంగా ఏ రాజమండ్రిలోనో ఉండి, ఆయన వర్ణించిచెప్పే ఆ పనసపొట్టుకూర తింటున్నట్లుగానే భ్రాంతి కలిగింది.

జానకిగారు గడియారంవైపు చూసి "క్రిష్ణా జ్యూవెలర్స్ డిస్‌ప్లే 1–4 గం॥వరకు. పదండి త్వరగా చూసివద్దాము" అని తొందరచేస్తున్నారు. బయలుదేరుతూంటే ఒక భర్తగారంటున్నారు వాళ్ళావిడతో "నువ్వు కొనేముందొకసారి ఫోనుచెయ్యి." మంచి ఆయనే అనుకున్నాలోలోన. జానకిగారు వాళ్ళమ్మాయికి మంచి డైమండు నెక్‌లేస్ కోసం చూస్తున్నారు. తనకోసం కాదు కాబట్టి వాళ్ళాయనకు వద్దనిచెప్పే అవకాశంపోయింది. పిల్లలు అడగకుండానే ఇస్తారు తండ్రులు. ఇంక మా శ్రీవారు "యు మే గో ఏస్ లాంగ్ ఏస్ యు డోంట్ బై" అని సెలవిచ్చారు. అందరం రెండుకార్లలో వెళ్ళాం సువర్చలగారింటికి.

డిస్‌ప్లే క్రిష్ణా జ్యూయలర్స్ వారిదయినా సువర్చలగారు ఇంటికివచ్చిన వారందరికీ స్నాక్స్ వగైరాలతో మంచి ఆతిథ్యమిస్తున్నారు. లోపల డైనింగ్ రూమ్‌లో టేబిల్ పై నగలన్నీ పరచివున్నాయి. పదిమంది చుట్టూ గుమిగూడి ఉత్సాహంతో చూస్తున్నారు నగలను. అక్కడ ఉన్న వస్తువులన్నీ రాళ్ళవే – రవ్వలు, కెంపులతో చేసినవి. మామూలు బంగారు నగలు ఏమీలేవు అవి స్టేటస్ సింబల్ కాదు కాబట్టి. పూర్వకాలంలో అయితే అత్తగారిని అమ్మలక్కలు అడిగేవారు కోడలికి ఎంతబంగారం పెట్టారని. ఇప్పుడు ఆరోజులు పోయాయి. ప్రస్తుతం మనదేశంలో అత్తగార్లు ఏనగలూ పెట్టరు కోడళ్ళకు – పాపం నగలు కోడళ్ళకు దాచుకోవడంరాదట. దొంగలభయమని కొనడం మానేస్తున్నారని ఒ మంచి అత్తగారు చెపుతూండగా విన్నాను మనవైపు. అమెరికాలో కోడళ్ళకు నగలుపెట్టడం అట్టే వినిపించదు. అమ్మాయి పెళ్ళికిమాత్రం విధిగా డైమండ్ నెక్‌లేస్ కొనాలి. బంగారునగలు ఎవరూకొనరు. మన అమ్మాయి అసలు ఏనగలూ పెట్టుకోకపోయినా డైమండ్ నెకలేస్ కొనాలి. లేకపోతే సాటివారిలో తలవంపు. "నీ కూతురికి డైమండ్ నెక్‌లేస్ కొనలేదా" అని అంటారుకూడ.

పాపం సుచరితకు తప్పలేదు ఈ షాపింగు. షాపు అతను చూపెట్టినవన్నీ

ఓపికగా చూస్తోంది. ఒకదాని డిజైన్ నచ్చకపోతే మరొకదాని సైజు బాగుండదు. తన ఊహలో కావాలని అనుకునే డైమండ్ నెక్‌లేస్ ఒక్కటీలేదు అక్కడవాటిలో. ఆపిల్లకు విసుగేసింది చూసిచూసి. "ఆ డైమండ్ నెక్‌లేస్ కొనకపోతే ఏమైంది ఇప్పుడు. నాకు నచ్చినది కనిపించినప్పుడు చూడవచ్చులే" అని తల్లిచెవిలో గొణుగుతోంది. అక్కడకు వచ్చింది తల్లిని తృప్తిపరచడానికేగాని, తనకు అంతగా వాటిపై కోరిక ఉన్నట్లనిపించడంలేదు సుచరిత మొహంకేసి చూస్తున్ననాకు.

"జానకిగారూ! ఈ నెక్‌లేస్ ఎలావుంది?" అంటున్నారు వేదవతిగారు. వేదవతిగారు "బాగుంది మీకు" అంటే జానకిగారు వెంటనే కొనేస్తారుట. వాళ్ళాయన పుణ్యంపండి జానకిగారు ఓ.కె. అనలేదు. అందరూ వస్తువులన్నీ క్రిందా మీదా పరీక్షించారు. చివరకు అందరిదీ విండో షాపింగ్ లాగా అయింది. ఏదో ఒక డైమండ్ నెక్‌లేస్ చూపించి దానిధర అడిగాను షాపు అతనిని. ఆ టాగ్స్‌పై ధరలుండవు ఏవో అంకెలుతప్ప. వాటిని కాల్‌కులేటర్ పైకెక్కించి ఆరువేలడాలర్లని అన్నాడు అతను. "దట్స్ నాట్ బాడ్" అంటున్నారు ఓ సైకయాట్రిస్ట్ భార్య. ఖరీదుమొత్తం చెప్తాడేకాని పూర్వంరోజులలో మా అమ్మగారు షాపు అతనిని బంగారమెంత, రాళ్ళధర ఎంత, మజూరీ ఎంత–అని వివరంగా అడిగి తెలుసుకున్నట్లు ఇక్కడ వీలవదు. వాళ్ళుచెప్పరు. నా చిన్నప్పుడు మా పిన్నిగారనేవారు "రాజులసొమ్ము రాళ్ళపాలని." అప్పట్లో ఆమాటలకర్థం తెలియరాలేదు. ఇక్కడ అందరూ రాజులే. అందువలన నగలు చాలాభాగం రాళ్ళే.

మొత్తానికి ఏమీ కొనకుండానే సువర్చలగారి ఆతిథ్యానికి థాంక్స్‌చెప్పి బయటపడ్డాం........ ✪

# Love

As I sit here alone reminiscing the past
under the shade of this tree
watching the river in serenity
thoughts so many crossing my mind
wind bringing the sounds of
the flute from far away land
heart beating wildly with a joy of unknown bounds
I imagine myself, again
dancing with you forever and ever
to a tune only my heart can hear
Something in my heart bubbling and bubbling
breaking the banks like a river in rise
I see myself resting on your shoulders,
listening to the melodies of music
emanating from your flute
with my eyes closed
secure and content in your presence
in a state of eternal bliss

**-Suprabha**
**Morristown, NJ**





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED
With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# తిక్కన కవితా చిత్రాలు

--దూసి ధర్మారావు, Srikakulam, AP

సీ: పఱమోయిల్ కప్పిన పాడఱి నునుకాంతి
కదలిన అమృతాంశు కలయు బోలె
పెనుమంచు మీద పర్వీన వికాసము తప్పి
చెలువు కుందిన సరోజిని విధమున
ధూమంబు పొదివిన తుఱగలి మెఱుగులు
నలగి మాసిన దీపకళిక పగిది
ధూళి పై పొరసిన తొంగలించుట మాని
లావణ్యమెడలిన లతిక భంగి
తే: గంధకారికా వేషంబుకతన మూర్తి
ఉజ్వలత్వంబు మరువడి యుండ, పాండు
తనయ మహిష అంచితగతి చనగ, రాజ
వీధి పౌర జనంబులవ్వేలది చూచి

తరాల తరబడి లోకాన్ని ప్రభావితం చేయగల కవితా సౌరభమూ, తదనంతర ప్రబంధ కవులకు నడకలు నేర్పకలిగిన కవితా వైభవమూ, జట్టుకుని సగర్వంగా సాగిపోవడం పై పద్యంలో మనం చూడగలుగుతాం. వీరరసాన్ని ఆవిష్కరించవలసిన సమయాల్లో, తిక్కన అనితర సాధ్యమైన శైలిలో, అవసరమైన ప్రతి చిన్న విషయాన్నీ, వివరాన్నీ సమగ్రంగా వర్ణించి, పాఠకులనూ శ్రోతలనూ ఆ రసంలో ముంచెత్తు తారన్నది జగద్విదితం. కాని అన్ని రస సందర్భాల లోను, అన్ని వర్ణనావసరాల లోను, గొప్ప భావ వైవిధ్యంతో, సునిశిత పరిశీలనానుభవంతో రచన సాగించడమే ఆయన శైలి లోని ప్రత్యేకత అని పై పద్యం బుజువు చేస్తుంది.

అజ్ఞాతవాసం చేయడం కోసం 'పాండుతనయ మహిషి' ద్రౌపది, విరటుని నగరం లోనికి 'గంధకారికా వేషం'లో ప్రవేశిస్తుంది. సకల సామ్రాజ్య వైభవాలతో తులతూగ వలసిన ఆమెకు ఈ స్థితి దారుణమైనది, దైన్యమైనది. అందుకు 'పాండుతనయ మహిషి' అన్నది సాభిప్రాయ ప్రయోగం.

ఈపద్యంలో ఆమె దయనీయమైన పరిస్థితి అద్దం పట్టి మనకు చూపిస్తూనే అపూర్వమైన అపురూపమైన ఆమె అందాలను పద చిత్రాలుగా చూపిస్తున్నారు తిక్కన. ఇది కీచకవధా ఘట్టానికి నాందీ వాచకం లాంటి పద్యం. రాబోయే రంగంలో కీచకుడు, 'రాగసాగరపూర నిర్మగ్నుడై' అందమైన ద్రౌపదీ రూపం అనే ఉరిలో తగులుకుని, తన హృదయం అనే మృగం పరితపిస్తుండగా, మన్మథుడనే వేటగాని బారి పడ్డాడట. కీచకుడు తన్వంగి తనులత నెసగెడు 'నునుకాంతి' వెల్లువనే చూసాడు. 'కమలాస్య' ముద్దుముఖంలోని లేమెరుంగుల మొత్తాన్నే చూసాడు, మోహించాడు, వెంబడించాడు. అందుకోసమని, నాటకీయ శిల్పంలోని ఆ సౌందర్యం కోసమని, ద్రౌపది అందాలను ఈ పద్యంలో ఇంత సమగ్రంగా నిక్షిప్తం చేసారు కవిబ్రహ్మ.

ఇందులో నాలుగు చరణాలలలోనూ నాలుగు అద్భుతమైన ఉపమా చిత్రాలు చూపించి, గంధకారికావేషం వలన ఆమె రూపానికి కలిగిన న్యూనతను వర్ణించే నెపంతోనే, మహోజ్వలమైన ద్రౌపది అందాలను మనకు బొమ్మకట్టి చూపించారు తిక్కన. 'పఱమోయిల్ కప్పిన' అనే పద్యం ఎత్తుబడి అప్పటి ఆమె ప్రగాఢమైన మానసిక స్థితిని మనకి పట్టి అందిస్తుంది. ఈ పద్యం అంతటికీ మొదటి చరణంలోనే ప్రయుక్తమైన 'పాడరి' అంటే పాడుపడి అన్నమాట. అప్పటి ఆమె శారీరిక స్థితిని వర్ణించే కావ్యం లాంటిది. దట్టమైన మేఘం కప్పివేసి నప్పటికీ ద్రౌపది కదలి వెళుతున్న చంద్రకళలా ఉందట. ఇది గొప్ప ఊహా చిత్రం.

దట్టమైన మంచు మీద పడినందువల్ల వికాసం లేక అందాలు కుందిన సరోజం. ఇక్కడ కూడా 'పెనుమంచు' 'వికాసం తప్పి' 'చెలువుకుంది' అనే సాభిప్రాయమైన విశేషణాలతో బంధింపబడిన సరోజిని, ద్రౌపది రూపానికి దర్పణం.

పొగచేత ఆక్రమించబడి, అతిశయిస్తున్న మెరుగులు నలిగి మాసిన 'దీపకళిక' ధూళి నిండినందున తొంగలించడం మాని లావణ్యం నశించిన లతిక, పూలతీగ.

పైనాలుగు చరణాలలోను కప్పిన, మీదపర్విన, పొదివిన, పైబొరసిన అనే స్వచ్ఛమైన తెలుగు పదాలలో గంధకారికా వేషం ఆమెపై ఎంత బలమైన ప్రభావం చూపిస్తున్నదో, అది ఎంత దుర్భరమైనదో ధ్వనించ బడినది.

'మూర్తి ఉజ్వలంబు మరువడి యుండ' ఇది జాజ్వల్యమానమైన ఆమె అందాలకు పట్టిన దివిటీ. సహజమైన ఉజ్వలత్వంతో ప్రకాశిస్తే ఆమె ఎంత అందగత్తె? నిండుకాంతుల చంద్రకళ. సంపూర్ణవికాసంతో చెలువు మీరిన సరోజం. తురగలి మెరుగులతో మెరిసిపడే దీపకళిక. తొంగలిస్తున్న లావణ్య లతిక.

మొదటి చరణంలో 'కదలిన' అన్న విశేషణం నాలుగు చరణాలకూ అన్వయించి చివరలో నున్న 'చనగ' అంటే వెళ్ళుచుండగా అని ఒకేమారు జోడించి చూస్తే రాజవీధిలో కదిలే అందాలూ, ఉపమా చిత్రాలలో ద్రౌపదితో పాటే కదిలి సాగుతున్న పద్యంలో మెదిలే అందాలూ ఆహా! అనిపిస్తాయి.

అలా రాజవీధిలో నడిచి వెళుతున్న ద్రౌపదిని పౌర జనాలు చూస్తున్నారట. అంటే ఇళ్ళలో ఉన్నవాళ్ళు కూడా వీధిలోకి వచ్చి బారులు తీరి ఆమెను వింతగా చూస్తున్నారు. ఈ పద్యం చదువుతుండగా మనమూ ఆ ఊరి ప్రేక్షకులమై దృశ్యాన్ని తిలకించక తప్పదు. అందాలకు ఆశ్చర్యపోక తప్పదు.

పాత్ర ఔన్నత్యానికీ, ఔచిత్యానికీ అనుగుణంగానే ఉపమానాలను కూడా ఎన్నుకోవడం పాత్రని మరింత వెలిగిస్తుంది. ద్రౌపదిని స్వచ్ఛమైన చంద్రకళతోనూ, నిర్మలమైన సరోజిని తోనూ, ముట్టుకునేవాళ్ళకు చురకలంటించే దీపకళికతోనూ, ఎప్పుడూ ఆధారాన్ని అంటిపెట్టుకుని అల్లుకుపోయే పూలతీగతోనూ ఉపమించడం వల్ల ఆ పాత్ర ఎంతో పెరిగింది.

కీచకుడి మోహానికి ఆలంబమైన ద్రౌపదిలోని కాంతినీ, లావణ్యాన్నీ, తురగలి మెరుగులను, దీప్తిని ఈ పద్యంలోనే వర్ణించి, కీచకుడు ద్రౌపది వెంట గంగ వెర్రులెత్తి పరుగెత్తడానికి గల కారణాలను రసశాస్త్ర పరంగా కూడా సహేతుకంగా నిరూపించారు మహాకవి.

స్త్రీ అందాలను వర్ణించే సందర్భంలో మహాకవి కాళిదాసుగారి ఉపమా చిత్రాలు చూడండి. 'సంచారిణీ పల్లవినీ లతేవ' (నడుస్తున్న చిగుళ్ళు గల పూలతీగ), 'సరోజ సంధాన మివా కరోదపామ్'(నీళ్ళలో తపస్సు చేస్తున్న పార్వతి సరోజం వలె నున్నది), 'సంచారిణీ దీప శిఖేవ రాత్రౌ' (చీకటిలో తిరుగాడుతున్న దీపశిఖ) అని వర్ణించడం గమనార్హం.

ఆ ఉత్తమ సంప్రదాయం లోని కవితా చిత్రాలకు తన విలక్షణమైన కవితా ముద్రను జోడించి, అంతకంటె బలమైన సన్నివేశంలో అంతకంటె గొప్పదైన కవితామార్గం సాధించడానికి, ఖచ్చితమైన చేవగల తెలుగులో ఇంత మంచి పద్యం ఆవిష్కరించిన తిక్కనగారు కవిత్రయంలో ద్వితీయులైనా కవితావైభవంలో అద్వితీయులే. ఈ గొప్పతనమే ఆయనకు కవులందరిలోనూ అగ్రాసనాధిపత్యం ఇచ్చింది.

కృష్ణశాస్త్రిగారు చెప్పినట్టు, ప్రపంచంలో ఏ మహాకవి పక్కనైనా మనం నిర్భయంగా కూచోపెట్టగల తెలుగు కవి తిక్కన............................ ☆

# Arya International Communications Corporation

ARYA COM ™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**
**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching* • *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS**
and mail to the address below:

## *ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.*

261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*
**PACIFIC CONTRACTS, INC.**
*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*
**INT'L TEL. & COMMUNICATIONS**
*JERSEY CITY, NEW JERSEY*


# తెలుగు గీతి

మల్లికార్జున స్వామి ఇలవేల్పు మాకు
వడ్డి కాసులవాడు పిలిచితే పలుకు
వేద్రాది నరసన్న మా పెద్దదిక్కు
కనకదుర్గా దేవి మా కన్నతల్లి
భద్రాచలేశుని శ్రీ రామరక్ష
కీసరా బాసరా ఏడుపాయల దుర్గ
కడగంట మమ్మెపుడు కాపాడుచుండంగ
గోదావరీ గంగ కరుణాంతరంగ
తుంగభద్రా కృష్ణ పరుగులెత్తంగ
ఒంగోలు గిత్తలు నందీశ్వరులు కాగ
మాగాణమున రైతు చెమటోడ్చి కష్టించ
రాజనాల్ పండించు మా ఆంధ్రభూమీ
రాజసాలొలికించు మా ఆంధ్రజాతీ
నన్నయ్య గంటాన ముత్యాల మూట
తిక్కన్న బాణియై తెనుగుల్ల తేట
పోతన్న కలమందు తేనెల్లవూట
ఎర్రయ్య కవితలను దిశలందు చాట
వెయ్యేళ్ళుగా సాగు మనవాళ్ళ నోట
ఆచంద్రతారమౌ ఆంధ్ర భారతి పాట
మొల్లవంటి కవయిత్రులు
వేమన్నవంటి యోగులు
తరతరాల తెలుగుజాతి తళతళల రంగులు
వాగ్గేయకారులూ శిల్ప కోవిదులూ
త్యాగ స్వరూపులూ మంత్రి సత్తములూ
వీరాధివీరులూ శాంతి కాముకులూ
మన తల్లి కడుపునా ప్రభవించినారూ
దేశ ప్రతిభను మిగుల పండించినారూ
గిడుగు గ్రాంథిక భాష పాలి పిడుగు
శ్రీరాములు టంగుటూరి కందుకూరి
గురజాడల అడుగుజాడలు
మనకు పుణ్యస్థలాలు
రాజ్యాలు ఏలారు కావ్యాలు రాశారు
గీతాలు పాడారు
వీణ వాయించారు

రాయలూ రఘునాథరాయాదులూ
ఇభ రాముడూ భాగమతీప్రియ నాథుడూ
కవి సార్వభౌములకు కవితా పితామహులకు
కనకాభి షేకాలు గండ పెండేరాలు
సుజ్ఞాన పీఠాలు వర గౌరవాలు
తలచినంతనె చాలు రోమాంచితాలూ
రుద్రమ్మ మల్లమ్మ మాంచాల నాగమ్మ
వాసిష్ఠి గౌతమీ నాగ వరదాదేవి
దువ్వూరి సుబ్బమ్మనుంచీ
దుర్గాబాయి దేశ్‌ముఖ్ దాకా
దామెర్ల సత్యవాణి డొక్కా సీతమ్మ
మాగంటి అన్నపూర్ణ
మొదలైన వనితా శిరోమణుల
వరవడికి పురవడికి తెలుగు
గుండెలలోన
తేనె జలపాతాలు
విశ్వనాథ శ్రీ శ్రీ రాయప్రోలు కృష్ణశాస్త్రి
ఏటుకూరి కట్టమంచి జాషువాలు మేస్త్రీలు
నవకవితా సౌధానికి
వేదుల గరిమెళ్ళ జంధ్యాల తుమ్మల
మధునాపంతులు
ఎంత బాగ రా'సినారె'
యుగళ భావ మధురిమలు

చర్చి మసీదు చైత్యం స్థూపం గుడి దర్గా
కలిసి మెలిసి వెలిశాయి
భాయీ బ్రదర్ మనిషీ అని కుశల మడిగాయి
శత్రు భావన ఇది చూసి ఉక్కిరి బిక్కిరైంది
వేదలీ గ్రామాన నాగార్జునుడు వెలిసె
అమరావతీ నగరి స్థూపాలు బలిసె
దినకరుని గూడేన దిజ్ఞాగుడుండేను
బౌద్ధమతమును మెచ్చిరీ
మన ప్రజలు జైనమతమును సైచిరీ
లింగ ధారణ చేసిరీ
తిరునామమును తీర్చిరీ
క్రాసు ధరించిరీ
ఖురాను పఠించిరీ
చెట్టపట్టాల్ పట్టుకుని
దేశస్థులంతా నడిచిరీ
స్వార్థంపు కుట్రలకి తల్లడిల్లిన గానీ
సోదర భావమ్ము విడనాడలేదు
మనకట్టు మనబొట్టు మన కట్టుబాటు
మహిలోన మేటియని మదిలోన
ఉప్పొంగి ఊరుకోరాదు
కొండంత బాధ్యత మన మీద కలదు
తప్పులుంటే తిరిగి దిద్దుకోవాలి
పొరపాట్లు లోపాలు సవరించు కోవాలి
దోషాలు వడబోసి ద్వేషాలు పోగొట్టి
ఏక సూత్రమ్ముపై ఎంచి నడవాలి
దేశాభివృద్ధిలో మనవంతు దీక్ష పూనాలి
విశ్వశ్రేయస్సును వాంఛించి సాగాలి
విశ్వశ్రేయస్సును వాంఛించి సాగాలి.



–ఓగేటి ఇందిరాదేవి
**Hyderabad, AP**

మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

*కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.*




U.S. MORTGAGE LENDERS

INCORPORATED

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**
YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**


908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

# Home Owners



**$ave $50,000 to $100,000**

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

CALL: 908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

# FOOD FOR THOUGHT

*- Murty P. Bhavaraju*
*Parsippany, NJ*

Telugu Jyothi often carried articles that reflect cultural and social issues usually in English to communicate better with our next generation. Obviously this is another dimension of Telugu Jyothi, the primary dimension being the contributions to Telugu literary side. We provide a forum to discuss the community issues as a part of the broader goals of TFAS. We need to raise and discuss cultural issues that result from living thousands of miles away from our native places. You should express your views too particularly if you disagree and have a different perspective (perhaps a better perspective). Many topics come to my mind. Some of them evolved during my conversation with my wife with Sunday morning coffee. Often our discussion is intense enough to keep the coffee very hot. I want to take the lead and discuss some topics under this column and hope some of you would send your own thoughts in the future.

* * *

I want to respond to a recent letter well-publicized on the INTERNET with a title "Grass is greener on the other side" from two Indian-American youth (C&H) who were very critical of the first generation Indian parents. They feel that some youth suicides resulted recently were because of family conflicts. Obviously this is serious stuff. The letter is very long, so I do not intend to reprint it. I would respond to some parts of the letter, agreeing with C&H in some cases and justifying the parents in other cases.

First I was happy that C&H point out that their observations may not be universal. But we should not start feeling good saying that the conflicts they point out are only in a minority of cases. We can't be certain. Hope some professional child/youth psychologist would tell us statistically how wide-spread the problems are. In my opinion even a small percentage is too many and should be avoided.

C&H describe the problems they faced in schools where they were ashamed to tell others what they eat and whom they pray. This is true some years ago, but now the country woke up and many organizations are trying to recognize the importance of diversity and educate school children and employees. Let us hope this helps. This is not as bad as what people faced in other countries including in India (cast and regional differences). C&H complain that they got idli/sambar instead of cake and chips at birthday parties. I thought we get both at these occasions (they routinely serve cake in India now at parties).

C&H complain that their parents forced them to memorize facts and figures and recite in front of their friends to show off. Yes, this has been an old tradition which I did not like when I was a kid 40+ years ago. But remember the motive was to make you the best and bring the parents pride. Hope only a minority of parents treated children as "little submissive toy robots" in the words of C&H. Yes, I agree with C&H with their complaint of parents who always compared their children with some great kid who got 4.0 GPA and was in top of everything including Indian music and dance.

C&H then got into some serious moral issues. In the discussion of dating, they state ...."Indian morals of staying with one person only for your entire life...". I thought this "moral" is the best for the children compared to other alternatives. Some couples have lived with difficult marriages primarily for the sake of their young children and this is true in most cultures. I am surprised to hear C&H say that this "moral" is an exclusive bad habit of Indians.

"Women were treated inferior," elaborated by C&H with examples. No doubt this should change not only among Indians, but in the rest of the world as well. C&H comment on the obsession of Indians regarding complexion. They say they were told to hate darker people. I think "hate" is too strong, and the parents probably meant that they prefer lighter color (I am not agreeing, only explaining as I have two daughters who are not very light).

C&H criticize the "confusion" caused from having Ganesh statue and Christmas tree at home, and having July 4th picnic. I think this is great. Why should there be confusion in enjoying both cultures as the world becomes one global culture.

C&H turn to another serious issue. They say that they craved for alcohol and drugs which were "denied." They made mistakes so that they can learn from them. Again I am surprised that parents are criticized for suggesting alcohol and drugs are unwanted. I wonder in which culture parents encourage youth to try them! Making mistakes to learn from them is OK in new ventures that benefit the society, but one does not need to try poison to learn it is harmful!

C&H give good advice to parents to give children love and praise and pay attention to their mental health and self-esteem. They suggest not to pressure children to get all A's (obviously a message to parents who are very ambitious). They ask parents to let children to make mistakes and learn from them (hopefully parents help to prevent large, fatal mistakes, but let children make small mistakes to learn from).

C&H commented on the career choices next. They rightly complain that Indian parents want their children to be only doctors, lawyers, or engineers. Obviously the idea of success is only measured in a $ sense among these parents. I believe that we parents will change as we see famous artists, poets, writers, actors, businessmen, teachers, etc. among the next generation of Indians.

Lastly, C&H criticize the prejudices of Indians towards certain races and communities. I agree with them that this is not acceptable as this is exactly what we are complaining too when it comes to others treating us. But prejudice is not an Indian speciality. It is a universal problem that I hope would go away with better recognition of "pride in diversity" concept in US and the rest of the world.

In conclusion, I want to complement C&H for a bold letter. I hope my response would be of interest to Indian parents particularly with younger children.

***

# Love

As I listen to the songs of the nature
all around
I imagine myself dancing with you
hand in hand
whirling round & round under the canopy
of the twinkiling stars
in the pale, silvery moonlight
stop the majestic mountains

My heart melting
in your warm & dazzling smile
My eyes
slowly meeting your steady gaze
My feet
in rhythm with your leading steps

Wind flowing with music from afar
clouds in passing, watching us in surprise Nature
sending us showers in applause

Heart to heart, cheek to cheek
dance going on and on
to the unending cosmic tune

**- Suprabha**
**Morristown,NJ**

**Lotus: An Award for Excellence in Creating Computing**

Lotus, the Hindu icon standing for creative power in the Universe, the source from which the creator Brahma Himself emerged, the seat of Saraswathi - the goddess of wisdom, is the name chosen for an award for Excellence in Creative Computing. ***This (yearly) award is given to youth from India living in the North American Continent to encourage children and youth to experiment with computers and to promote, recognize and honor their talent in the creative applications(s) of computers***. The Lotus Award is organized and administered by a group of professors and professionals in computing, electrical engineering and creative arts.

***Youth 18 years or younger*** are invited to participate in a contest that results in the naming of the "Top 20" entries who, in turn, will compete in a face to face final round on ***July 3, 1997.*** For this year, our plans are to conduct the final round of the competition in conjunction with the TANA Conference to be held in Anaheim during ***July 3-6, 1997.***

A distinguished panel of judges will pick the ***Grand Prize winner and five Honorable Mention citations***. This year, the ***Lotus Award winner will receive an Apple Multimedia Computer System, a software bundle and a citation.*** Depending on the level of participation and quality of entries, other prizes may be instituted.

***Contestants*** should submit an Entry Form and a ***$30 non-refundable Entry Fee*** by ***April 1, 1997.*** Final projects are due by ***May 1, 1997. For full contest rules***, entry form and other further information, please see:
***http://www-ksl.stanford.edu/people/vemuri/lotus/***
or send a e mail request to ***lotus@cs.stanford.edu*** or a self-addressed stamped envelope to: ***Prof. V. Rao Vemuri, Dept. of Applied Science, P.O. Box 888, L-894, University of California, Davis, Livermore, CA 94550.***

# మ హేశ్వర పంచరత్న స్తోత్రం

ప్రాతస్మరామి పరమేశ్వర వక్త్రపద్మం
ఫాలాక్షి కీల పరిశోషిత పంచబాణమ్
భస్మత్రి పుండ్ర రచితం ఫణికుండలాఢ్యం
కుందేందు చందన సుధారస మందహాసమ్।।

ప్రాతర్భజామి పరమేశ్వర బాహుదండాన్
ఖట్వాంగ శూల హరిణా:హి పినాకయుక్తాన్
గౌరీకపోల కుచరంజిత పత్రరేఖాన్
సౌవర్ణ కంకణమణిద్యుతి బాసమానామ్।।

ప్రాతర్నమామి పరమేశ్వర పాదపద్మం
పద్మోద్భవామర మునీంద్ర మనోనివాసమ్
పద్మాక్షనేత్ర సరసీరుహ పూజనీయం
పద్మాంకుశధ్వజ సరోరుహలాంచ నాఢ్యం।।

ప్రాతస్మరామి పరమేశ్వర పుణ్యమూర్తిం
కర్పూరకుంద ధవళంగజ చర్మచేలమ్
గంగాధరం ఘనీకపర్థి విభాసమానం
కాత్యాయనీ తను విభూషిత వామభాగమ్।।

ప్రాతస్మరామి పరమేశ్వర పుణ్యనామ
శ్రేయ:ప్రదం సకల దు:ఖ వినాశహేతుమ్
సంసార తాప శమనం కలికల్మషఘ్నం
గోకోటిదాన ఫలదం స్మరణేన పుంసామ్।।

శ్రీ పంచరత్నాని మ హేశ్వరస్య
భక్తా పఠేద్యస్సు గతి: ప్రభాతే
ఆయుష్యమారోగ్య మనేక భోగాన్
ప్రాప్నోతి కైవల్యపదం దురాసదమ్।।

– గుళ్ళపల్లి లక్ష్మీకమలమ్మ
**Wayne, NJ**

# శివోహం

'శివ, శివ, శివ' అంటిని నేను
శివుడా నను కానగ రావా ।।
శ్రీశైల శిఖరముల సానువుల
శిలకొండల కానల దిగిరావా।
సెల ఏరుల గలగలలా
శైలజతో దిగిరావా! శివుడా ।।

శివాలయములు దర్శించితి బాల్యమున
'శంభో శంకర' అంటిని నేను
శంక లేక పూరించితి శంకు(ఖు)ను
శంకుపూల పూజింతినిను శంకరా ।।

'శివుడున్నాడా?' భ్రమలో పరవంలో
శివమెత్తితి, సుందరమే శివయని
శివ శివ యంటిని భ్రమరంలా
శివలింగ సంపెగల పూజింతి అంబా శంకరా ।।

శివశైలజల సృష్టికంటి ముదిమిన (ప్రకృతి)
శివమే నా శవమున ప్రాణమని
శివోహం అంటిని నేను, దిగిరావా సత్యమై
శివజ్యోతివై, సాయిలక్ష్మి ఆత్మలింగమై ।।

– సాయిలక్ష్మి
**Lexington, KY**


**MEL'S AUTO REPAIR**
**(NORIN GAS STATION)**
*Affordable Prices, Quality Work & Guaranteed*
157 English Town Road, Old Bridge, NJ
**723-0095**
ASK FOR ANJAN OR JOHN

- Fuel Injection, diagnostics, head gaskets & motor work
- Tires - Pirelli, Cooper, General at wholesale prices
- Preventive maintenance on all vehicles foreign and domestic. 15K, 30K, 60K, at discount prices

**20% OFF**
Timing Belts Or Muffler/Exhaust Installation Or Shocks/Struts Installation
20% Off Discount Cannot Be Used In Conjunction With Other Services Shown
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

***OIL CHANGE FILTER & LUBE**
Up To 5 Qts. 10W30 Oil
Only $12.95*
*On Most Cars
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BRAKE SPECIAL FOR LIMITED TIME**
Two Wheel Disc/Drum Brakes*
$45.00*
Install new pads or shoes, inspect calipers and master cylinder, check lines, hoses, resurface drums or rotors. Warrantied up to two years or 24,000 miles. *Semi metallic pads extra, hub type rotors and rear disc extra.
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BASIC TUNE-UP**
4 Cyl.
Only $29.95
6 & 8 Cyl. Slightly Higher
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97


0297/0197

Panasonic Littmann™ SHARP CROSS®

AMPLE FREE PARKING

# BUY RITE ELECTRONICS

WE SHIP DAILY NATIONWIDE FOR MAIL ORDERS

*Your Favorite 110V/220V Electronics Store Serving the Community Since 1989*

**WE WILL MATCH OR BEAT ANY ADVERTISED PRICES ON 220V APPLIANCES**

**Call India 59¢/minute 24 Hrs. 7 Days A Week NO SWITCHING REQUIRED**

Panasonic NTSC 4 Head VCR
36 Exp. Film (Kodak)
Sony HF 90 (Box of 10)
T-120 VDS Video Cassettes
Audio Head Cleaner
Video Head Cleaner
Japanese Watch (QTZ)
Hand Held Games
Citizen Mens & Ladies Qtz Watch
Battery Charger 110V/220V
Wet N Dry Grinder 110V/220V
Rechargeable Flashlight 220V
Solar Calculator
Panasonic Speaker Phone
Cordless Phone (Special)
Panasonic VCP PAL
Multi System TV: 21" wiremote
VCR Multisystem Panasonic
35 mm Autofocus Camera
Casio Digital Diary
PAL Camcorders
Indian CDs: Hindi, Punjabi, South Indian, Carnatic
Blood Pressure Monitor Digital
Blood Pressure Monitor Manual
Littman Stethescope
Thermometers Digital (Japanese)
Curling Iron 110V/220V
Binoculars

Citizen Walkman Auto Reverse
Pre-Rec Audio Casss. Large Selec.
Sony AM/FM Cassettes Walkman
Hair Dryer Folding 110V/220V
Clock Radio 110/220V
Charlie/Intimate Spray
Paring Knives
Egg Beater
Potato Peeler
Assorted Perfumes
AM/FM/SW Cassette Recorder 110V/220V
Food Chopper
Hamilton Beach Food Processor 220V
Hamilton Beach 5 Speed Mixer 220V
Hand Blender 220V
Black & Decker Steam Iron 220V
Coffee Grinder
2 Slice Toaster 220V
4 Slice Toater 220V
Toaster/Oven 220V
Osterizer 10 Speed Blade
Popcorn Maker 220V
Ice Cream Maker 220V
5 Cups Rice Cooker 110V/220V (name brand)
Blender/Food Processor Comb.
Sandwich Maker 220V
Duralex Unbreakable Glass
Cross & Parker Pens
Soft Luggage

Tortilla Maker
Roti maker 220V
Expandable Bag (Carry On)
Delsey Hard Case Luggage
Camcorder Carrying Case
Car Radio Cassette Player
Microwave Ovens (220V)
Playing Cards
Asstd. Wall Clock
Casio Data Cal. 50 Telememo
Casio Organs
AM Radio
Name Brand Jeans
Rayban Sunglasses (large variety)
Heating Pads 220V
Coffee Maker 220V
Vacuum Cleaner 220V
CD Player 220V
Atra/Trac II Blades
Gas Lighter
Nintendo 220V PAL
19" Toshiba TV NTSC
27" SONY TV NTSC
220V Emergency Lantern
Azan Alarm Clock
Breadmaker 220V
Brand name Fax 110/220V
Nivea Big Jumbo Size
Electric Kettle

We Sell Low Priced Domestic International Pre-Paid Calling Cards

*We thank you for your continued patronage*

WE ALSO CARRY LARGE SELECTION OF MUSIC, AUDIO CASSETTES & CDs IN HINDI, CARNATIC, TAMIL, TELEGU, CLASSICAL GHAZALS, DEVOTIONAL & MORE

Carrom Boards Now In Stock

**Authorized Agents For**
•Sumeet Asia Kitchen Machine •Sumeet Domestic Plus
•VIGO Money Transfer Home Delivery to Any Town in India
**BEST EXCHANGE RATES • SAFE • LEGAL • FAST**

**WE DO WORLDWIDE SUPER DIGITAL CONVERSION VHSC-8MM-VHS**

**Parkway Plaza, 1530B Oak Tree Road., Iselin, NJ 08830**
**Tel: (908) 548 9462 • Fax (908) 906 9387**

Nintendo® SONY Moulinex aiwa SEIKO PARKER CITIZEN CASIO Canon PRESTO®
Oster® American Tourister Samsonite® TDK GLUCOMETER ENCORE® DIABETES CARE SYSTEM LIFESCAN


1196/1097

# కూచిపూడి నృత్యం–నాటకం

బందా కనకలింగేశ్వరరావు

శాస్త్రీయ నాట్య మన నేమి? ప్రాచీన ప్రామాణిక గ్రంథముల ననుసరించి భరతుని నాట్య శాస్త్ర మత్యంత పురాతనమైనది. నందికేశ్వరుని "అభినయ దర్పణము" హస్తలక్షణ దీపిక, కోహల భరతము, దత్తిలము, సంగీత రత్నాకరము ఇవి అర్వాచీనములు. భరతుని నాట్య శాస్త్రోదాహృతములైన శిష్ట సంప్రదాయములనే అతని తరువాత రచయిత అంగికరించిరి. కూచిపూడి నాట్య నాటక విధానము భరతముని ప్రోక్తమైన శాస్త్రీయ పద్ధతియే! పూర్వరంగపూజ, ఇంద్రధ్వజావిష్కరణ, సూత్రధారుని నాందీస్తుతి, అతను చేత బట్టు వక్రాంగము–ఇవి కూచిపూడి నాట్య శాస్త్రములో ముఖ్యాంకములు. నాట్యశాస్త్ర ప్రథమ ద్వితీయ ప్రకరణములలో ఈ వివరణ పేర్కొనబడినది. నేను ఎరిగినంత వరకు ఈ లక్షణములు మరియే యితర సాంప్రదాయిక నాట్యమునకును లేవు. అందువలన కూచిపూడి నాట్య విధానము తప్పక శాస్త్రీయ మనియే అంగీకరింపవలసి యున్నది.

కూచిపూడి, ఆంధ్రదేశాంతర్గత మగు కృష్ణా మండలమున నొక కుగ్రామము, ఇచ్చటి జనసంఖ్య 1500 మాత్రమే, కుటీర నివాసులు. విజయవాడ నుండి 38 మైళ్ళ దూరము. పూర్వ మా గ్రామము కృష్ణానదీ తీరస్థమై యుండెనట. కొన్ని శతాబ్దుల క్రిత మా నదీ ప్రవాహము మార్పు చెందుట వలన మూడు మైళ్ళ వెనుకకు ఆ గ్రామము తరలిపోయినది. కూచిపూడి యని పేరు వచ్చుట కూడ అర్థవంతమైన విషయము. "కుచల" అను వానిచే గ్రామము నెలకొన్న దనుట అసంగతము. "కుశీలవ పురి" అనునదే కూచిపూడి యను నామమునకు మూలము కావచ్చును. కుశీలవు లనువారు నాటక ప్రదర్శనము లిచ్చుచూ పర్యటించు వారని శబ్దరత్నాకమున నిర్వచింపబడినది. "కుశీలవ" యను సంస్కృత పదమునకు "కుచీల" యనునది భ్రష్టరూపము. ఇప్పటికినీ తెలుగు దేశమున నటకులకు "కూచిగాండ్లు" యను పర్యాయ పదము వ్యాప్తి యందున్నది.

కూచిపూడి ప్రాంతము చారిత్రక ప్రశస్తి చెందినది కూడ కూచిపూడికి సమీపము నందున్న శ్రీకాకుళము క్రీ॥పూ॥ రెండవ శతాబ్దిలో పరిపాలించిన శాతవాహన చక్రవర్తికి రాజధానియై యుండెను. బౌద్ధ పవిత్ర క్షేత్రమయిన "ఘంటసాల" కూచిపూడికి అనతిదూరమందు కలదు. సుప్రసిద్ధ పదరచయిత క్షేత్రయ్య జన్మస్థానము "మొవ్వ" గ్రామ మిచట కెంతో సమీపమందు కలదు. కూచిపూడి పరిసరములు 20 శతాబ్దులనుండి చారిత్రక ప్రాముఖ్యమునే గాక వైజ్ఞానికముగా కూడ ప్రముఖ స్థాన మాక్రమించినది. కూచిపూడి నాట్య రీతులు వెలయక పూర్వమే యీ ప్రాంతమును పరిపాలించిన ప్రభువులు దేవదాసీ నాట్యకళను ప్రోత్సహించి, దేవదాసీలకు యీనాము లొసగి పోషించిరి. దేవాలయములలో ఆరాధన వేళలందు వీరు దైవసన్నిధిని నాట్యము చేయుచుండిరి. శ్రీకాకుళ నగరములో మున్నూరు కుటుంబముల వారుండినట్లు చారిత్ర కాధారములు కలవు. కాకతి గణపతిదేవుని గజబలాధ్యక్షుడు జాయపు డిచటివాడే మార్గ, దేశిపద్ధతులను గురించి "నృత్యరత్నావళి" యను పేరుగల సంస్కృత గ్రంథములో రచించెను. చేబ్రోలు గ్రామమందున్న 300 దేవదాసీ కుటుంబములకు "మోదుకూరు" యను గ్రామమును దత్తమొనరించెనట. ఈ విషయముల ననుసరించి నాట్యకళ ఈ ప్రాంతమున బహుళ వ్యాప్తి చెందినట్లు స్పష్ట మగుచున్నది. క్రమేణా యీ దేవదాసీలు దుర్వృత్తికిలోనై విద్యుక్త ధర్మములనే విస్మరించిరి. అందువలన, కళను పునరుద్ధరించవలసిన ఆవశ్యకము కలిగెను. సిద్ధేంద్రుడీ యుత్తమ కార్యమునకు పూనుకొనెను. సిద్ధేంద్ర యోగి ఎవరు? ఈ ఘన కార్య సాధనకు తోడ్పడిన పరిస్థితు లెవ్వి?

కాకతీయ సామ్రాజ్య పతనానంతర మీ ప్రాంతమును గూడ కళింగరాజులు పరిపాలించిరి. 1263-1277 సంవత్సరములలో 1వ భానుదేవుడు రాజ్యము నుపాలించెను. అతని మరణానంతరము అతని కుమారుడు బాలుడైనందు వలన మంత్రియగు నరహరి తీర్థులు పరిపాలనాభారము వహించెను. ఈయన మధ్వమత స్థాపకుడగు ఆనందతీర్థులవారి శిష్యుడు. కళింగ రాజ్యమున ఆనాటికే జయదేవ రచిత 'గీతగోవిందము'' ప్రజాదరణ పొంది యుండెను. బాలరాజు స్థానమున రాజ్యపరిపాలనము చేయుచుండిన నరహరి తీర్థులవారు శ్రీకాకుళము సందర్శించి నపుడు "గీతగోవిందము'' ప్రతినిగొని వచ్చెను. పదునొకండు సంవత్సరము లాయన శ్రీకాకుళమున నివసించి కృష్ణభక్తిని వ్యాపింప జేసెను. కళింగము నుండి నటకులను శ్రీకాకుళమునకు రావించి

స్థానిక కళాకారులకు అందు ప్రవేశము కల్పించెను. నరహరి తీర్థులవారి ప్రాంతమును వదలి "ఉడిపి"కి తరలిపోయి, ఆనందతీర్థులవారి నిర్యాణానంతరము తామే మఠాధిపత్యమును స్వీకరించిరి. ఈ కాలముననే రాధాకృష్ణుల ఆదర్శ పవిత్ర ప్రేమను వస్తువుగా స్వీకరింపబడి సంస్కృత భాషయందు గీతములు రచింపబడెను. వానినే స్థానిక కళాకారులు నాట్యమునందు పాడుచుండిరి. ఈ నటకులందరకు బ్రాహ్మణులే అధ్యాపకులు, గురువులు. నరహరి తీర్థులవారి శిష్యుడు గోపాలకృష్ణ సరస్వతి. ఈయన శ్రీకాకుళమున నివసించుచూ 128 నృత్య గేయములలో మహాభాగవతమును రచించెను. "శ్రీకృష్ణ జలక్రీడ" యను పేరిట నృత్య నాటికను రచించెను. "శ్రీకృష్ణ కర్ణామృతమును"ను రచించిన లీలాశుకులు కూడ శ్రీకాకుళ నగర నివాసి ఆదిలో వీరు శైవులు. నరహరి తీర్థులవారి సాహచర్యము వలన శ్రీకృష్ణభక్తిని అలవరచుకొనిరి. ఈ విధముగా 14 వ శతాబ్దిలో కృష్ణభక్తి ఈ ప్రాంతములో విరివిగా వ్యాప్తి చెందెను. జానపద గేయములు, నాట్యరీతులు, శ్రీకృష్ణప్రభువునికి అంకితమయ్యెను, రాజనర్తకురాండ్రు, దేవదాసీలు ప్రజాదరణ పొందిరి. కాలక్రమమున భగవద్భక్తి సడలిపోయి, దైవమునకు అంకితమయిన నిర్మల నాట్యకళ పతనమై పోయినది. వారివారి పోషకులను తృప్తిపరచుటకై ఆటపాటలను దుర్వినియోగ పరచసాగిరి. కాని వీరి గురువులు మాత్రము నైతిక పతనమునకు లోనుగాక కళయొక్క ప్రాభవమును పోషించుచుండిరి.

సమీప గ్రామమునందు సిద్ధప్ప యను నొక యనాథబాలుడుండెను. అతని తలిదండ్రు లెవరో యెవరికిని తెలియదు. జన్మతః బ్రాహ్మణ బాలుడని మాత్ర మెరుగుదురు. నిరాశ్రయుడు. యధేచ్ఛా సంచారి. దయామయులగు నిరుగుపొరుగు వారెవరో నితనికి ఉపనయనము చేసిరి. ఉపనయన ప్రాధాన్య మెద్దియో సిద్ధప్పకు తెలియదు. ఆరు నెలల పసికందు నిచ్చి యతనికి వివాహ మొనర్చిరి. ఆమె నెప్పుడో ఇతడు విస్మరించినాడు. దేవాలయము లందుగాని, సభలయందుగాని నాట్యము జరుగుచున్నదని వినుచే తడవు, అచట సిద్ధమయ్యెడివాడు, ఇతని అమాయకతను చూచి నటకులు సానుభూతి చూపుచుండిరి. వారెచట ప్రదర్శన మిచ్చిన నచట హాజరగుచుండెడివాడు కాని దేవాలయ పూజారులు మాత్రము ఇత డొక పతితుడని నిరసించుచుండిరి. శ్రీకాకుళమున ఆనంద తీర్థుల వారిచే నెలకొల్పబడిన మఠ మొకటి యుండెడిది. రేయంతయు నాట్య, నాటక నందర్శనము వలన జాగరణ చేసి విసిగియున్న ఈ బాలుడు ఆ మఠములో తలదాచుకొని విశ్రమించి నిద్రించుచుండెడివాడు. ఒక రోజున శ్రీకృష్ణుడు తన యుదరముపై నాట్యము చేయుచున్నట్లు కలగని హఠాత్తుగా మేల్కాంచెను. "కృష్ణా! కృష్ణా!" యని కేకలు వేయుచు అటు నిటు పరువెత్తుచుండెను. మఠాధిపతి కితని మనః పరివర్తన యర్థమైనది. ప్రసన్న చిత్తుడై యీ బాలుని కనికరించి "ఉడిపి" నగర మందున్న ప్రధాన మఠమునకు విద్యా సముపార్జనార్థము పంపెను. మరునా డితడే మయినది సమీపవాసు లెరుగరు. ఎల్లరు నతనిని విస్మరించిరి.

ఉడిపి ఆచార్యు లీ బాలునకు ఆశ్రమదక్షత నిచ్చి, ఉత్తమ జ్ఞాన మార్గమునకు, విద్యాసముపార్జనకు ప్రవేశము కల్పించిరి. కఠినమగు ఆశ్రమ నియమములకు, క్రమశిక్షణ కలవడిన యీ బాలుడు, యిరువది సంవత్సరముల నిరంతర కృషి ఫలితముగ, వేదవేదాంగములను, షట్ శాస్త్రములను క్షుణ్ణముగా నభ్యసించి పండితుడాయెను. విశాల ఫాలతలము తీక్ష్ణ తేజో విరాజమానమును నగు కన్నుదోయి యితని ప్రతిభను వ్యక్తపరచుచుండెను. నాట్యశాస్త్రము కూడ నితని పాఠ్యక్రమమున నొక భాగము. అతని దేహముయొక్క ప్రతి కదలిక కూడ నొక శాస్త్రీయమగు "ముద్ర"గ పరిణితి చెందెను. సంస్కృతమున నితడు శ్లోకములు రచించెను. గంధర్వులను మరపించునట్లుగ గానము చేయగల్గెను. గురుపాదుల యాశీర్వాదమును గ్రహించి, స్వస్థానమున కరుగుమని వారు అనతి నొసగ శ్రీకాకుళము చేరెను. జన్మస్థాన మెంతయో మార్పు చెందినట్లు కన్పించినది. అతనిని గుర్తించువారే లేరైరి. అచిరకాలముననే తానెవరైనదీ వెల్లడించెను. సంపూర్ణ పాండితీ ప్రతిభతో వెలుగు నతనిని ఆ యూరి పెద్దలు సంశయించియు, తుదకు గుర్తించి సన్మానించిరి. నాటి నుండియు సిద్ధప్ప సిద్ధేంద్రుడాయెను. కృష్ణానది కావలి తీరమందున యొక పల్లెటూర బుట్టినింట నివసించుచున్న భార్యను కాపురమునకు దెచ్చుకొమ్మని గ్రామపెద్ద లతనిని ప్రోత్సహించిరి. మామగారికి తన యాగమన వార్త నంపెను. ఆ కుటుంబము వారు ఆశ్చర్యము నొందిరి. గర్భాధాన సుముహూర్తమును నిర్ణయించి సిద్ధేంద్రు నాహ్వానించిరి. ఇప్పుడతని యర్థాంగి సంపూర్ణ వికసిత కమలము వలె నున్నది. కృష్ణానదిని దాటి యతను అత్తవారింటి కేగవలెను. ఆనంద పూరిత హృద

యుడై సునాయాసముగ మహానది నీదుకొనుచూ పవిత్రనదీ జలముపై వీచు శీతల మందమారుతమునకు తన్మయత జెందుచూ పయనించుచున్నంత, ఆకస్మికముగ ఆకాశము మేఘాచ్ఛాదిత మయినది. చీకట్లు కమ్మెను. పెనుగాలి వీవదొడగెను. నదీ మధ్యమునందున్న సిద్ధేంద్రుడు వెనుకంజ వేయ నిచ్ఛగింపలేను. పెద్ద తరంగ మొకటి యువ్వెత్తున లేచి యతని ముఖమును కప్పివేసెను. ఏమియు కనిపించుట లేదు. మునిగిపోవునను భీతి ఆక్రమించినది. ఇష్టదైవమగు శ్రీకృష్ణుని ప్రార్థించెను. తానీ యాపద నుండి తరించి బ్రతికినచో సన్యసింతునని మొదలిడెను. భక్తిపరవశుడై శ్రీకృష్ణుని గూర్చి గానమొనరించెను. ఆతుర సన్యాస స్వీకార చిహ్నముగ యజ్ఞోపవీతమును త్రెంపివేసెను. ఆ క్షణమునందే యతడు సర్వసంగ పరిత్యాగి యయ్యెను. అభయ ముద్రాంకితుడగు శ్రీకృష్ణుని భాస్వద్రూపము సాక్షాత్కరించెను. మరు నిముసమున అలలతాకిడికి ఆవలి తీరమును చేరెను. మామగారి యిల్లు చేరినాడు. తన్ను తానెరిగించుకొనిన పిదప మామగారతని నాప్యాయముతో కౌగలించుకొని సన్మానించెను. కుటుంబవ్గ లోని వారందరు అతని రాకకు మిగుల సంతసించి తగు రీతిని నాతనిని గౌరవించిరి. ఆతనిని యభ్యంజన స్నాతుని జేసి పంచభక్ష్య పరమాన్న సమేతమగు దివ్య భోజనమిడిరి. మనోహరముగ నలంకరింపబడిన శయ్యాగృహమున నాతడు ప్రవేశించి, సౌందర్య దేవత వోలె నును సిగ్గున తలవాల్చి మౌనముద్రాంకితయగు ప్రియసతిని జూచినాడు. క్రేగంట నామె కొన్ని నిమిషములతనిని చూచి సంభ్రమాయత్తచిత్తయై భీతావహయై "సన్యాసి! సన్యాసి" యని కేకలిడినది ఆ క్షణమందే సిద్ధేంద్రుడు తన యపరాధమును గ్రహించి శ్రీకృష్ణునకు తానొనర్చిన ప్రతిజ్ఞ స్మృతి పథమున మెదలయ దేవ దేవుని స్తోత్రము చేసెను. సత్యభామ సమేతుడగు యదుకుల నందనుడు ప్రత్యక్షమయ్యెను. అతని యానంద మవధులు దాటినది. దివ్యదంపతు లదృశ్యులైరి. నేలపై బడియున్న భార్య వదన మండలమున సత్యభామాదేవి ముఖలక్షణములు కనుపించినవి. వైవాహిక విషయ వాంఛలను మరచిపొమ్మని సతి కుద్బోధించి యతడు గది వెలువడెను. తిరిగి నదిని దాటి శ్రీకాకుళము చేరెను. తనకు గల్గిన దివ్యానుభూతిని గురించి పదే పదే తర్కించినాడు. శ్రీకృష్ణదేవుని ప్రియతమ రాధ యనీ ఆచార్యులు ఉపి యదుండగా బోధించిరి. రాధ ప్రకృతి స్వరూపిణియని కృష్ణ పరమాత్మ పురుషుడు, ప్రకృతి తన ప్రభువగు పరంధాముని యాధీన, వారి పరస్పరానురాగమున విషయ కాల్యత లేదని దివ్య ప్రణయమనీ ఆచార్యులు నిర్వచించి యున్నారు. క్షణకాల మాలోచనా నిమగ్నుడై యుండ విషయ సుఖేచ్ఛ యెందువలన నేర్పడినదను ప్రశ్న మస్తిష్కమున బొడమినది. మనుజుని కామక్రోధాదులకు అలాటి ప్రభావమేల కలిగినది? అనుప్రశ్నలుదయించినవి. సృష్టికి మూలము ఆవశ్యకము కావున కామము పాపము కాదు. ధర్మబద్ధమైనపుడు దోషము కానేరదు. ధర్మ నిర్వహణ కిది సాధనమనీ అతనికి తోచినది. సత్యభామ ప్రేమ అవధులు లేనిది. పరమపవిత్రము. తన నాథుడు సంపూర్ణముగ తనవాడు కావలెనని, ఆరాధించి తపించి, ప్రేమించినది. తన హృదయ సద్మాన్ని దేవదేవుని పాదములపై నిడినది. నిష్కళంక పరిపూర్ణ ప్రేమయు భక్తికి చిహ్నమే, లక్ష్యము ధర్మబద్ధమైనచో అట్టి ప్రేమ నిస్స్వార్థము పాపముకాదు. సత్యాదేవి ఆశయము తన నాథుడు తనకే వశుడు కావలయునని తాను మాత్రమే పరిపూర్ణ కటాక్షమునకు అర్హురాలు కాగోరినది. పరమాత్మతో తాదాత్మ్యం చెందుటకు ప్రతిజీవియు నూరట జెందుట సహజమేకదా! ఇది నేరమా? ఇదియే భామభక్తి, దీనికే "మధురభక్తి" యని నామాంతరము. సిద్ధేంద్రుడీ భక్తి భావమునకు మూలపురుషుడు. ప్రతిభక్తుడును తానే భగవానుని ప్రియతమ సతి ననీ, అతడే లోకభర్తయని, క్షణకాలమేని ప్రాణేశ్వరుని వియోగము సహింపజాలని సత్యభామ స్థితిలో తానున్నట్లు భావించి తాదాత్మ్యం చెందెను. భక్తి తన్మయములో అనేక గీతములను రచించి గానము చేసెను. ఈ రచనే "భామాకలాప"మని పేరు గాంచినది. తన కృతులను దానే గానము చేయుచూ భక్త్యావేశమున నృత్యము చేయువాడు ఆ యూరిన గల కళాకారులందరును అతని గీతములను నేర్చుకొని ఆడుచూ పాడుచూ గానము చేయుచుండిరి. అప్పటి వరకును జయదేవకృత 'గీతగోవిందము' ప్రజాభిమానమును చూరగొని వ్యాప్తియందుండెను. ప్రతి వ్యక్తియూ తానే రాధననే తన్మయత్వమున నటించిరి. క్రమేణా "భామాకలాపము" విస్తృతిచెంది రాధస్థానమును సత్యభామ యాక్రమించెను. తమకును నేర్పవలసినదని ఆ యూరి దేవదాసీలు సిద్ధేంద్రు నర్థించిరి. కలాపము నందలి గేయము కామోద్దీపకములు, దేవదాసీలిట్టి గేయాభినయమున కలవాటు పడినందువలన సంఘ నైతిక స్థాయి పతనమైపోగల దన్న భీతివలన వారికి

కలాప శిక్షణ నొసగుట కాయన విముఖు డయ్యెను. అందుచే వారి కోర్కెను త్రోసిపుచ్చెను. అందచందములు గల బ్రాహ్మణ బాలకుల నెన్నిక చేసి వారికీ విద్య నేర్పెను. బ్రాహ్మణు లింతకు పూర్వము నృత్యము చేయ లేదు. వారిది ఆచార్య స్థానమే జన్మతః. ఆటపాటల నభ్య సించే పక్షములో కులబహిష్కృతు లగుదురని వెనుకంజ వేయ "ఉడిపి" మఠాధిపతి నుండి యనుమతి దెత్తునని, యీ కలాపము కేవల మొక దైవారాధన విధానమనీ నీతిదూరము కా జాలదనీ విద్యనేర్చినవారు "భాగవతు" లను పేర బరగుచూ గౌరవార్హు లగుదురనీ, భామాకలా పము మోక్షదాయకమనీ కులపెద్దలకు నచ్చజెప్పెను. స్త్రీలు మాత్ర మీ విద్య నేర్చుట కనర్హులు. నిషేధితులు బ్రాహ్మణ బాలురందరి చేత, ఆ జన్మాంతమీ కళావ్యాప్తికే అంకితమై యుండునట్లు ప్రమాణము చేయించెను. ఈ ప్రతిజ్ఞకు చిహ్నముగ ప్రతి పసిబిడ్డ కటి ప్రదేశమునం దొక చిన్నగంట కట్టించెను. ఈ ద్విజబాలురు తమ కుల పెద్దలచే వెలివేయ బడినంత, గ్రామ సమీపమునందు గల యొక బంజరు భూమియందు వారికి ప్రత్యేక నివాస గృహములు నిర్మింపజేసెను. ఆ నాటికే గ్రామా దులలో పర్యటించుచు వీరు ప్రదర్శన లొసగు చుండిరి. వీరికి కుచేలు లని నామ మిడిరి. సిద్ధేంద్రుడు వారికి చక్కటి క్రమశిక్షణ నలవరచెను. ప్రతి నటకుడును వేదశాస్త్రము లను క్షుణ్ణముగా నేర్చెను. వీరు త్రికాలములయందును సంధ్యావందన మాచరింపవలయును. నాట్యమున కొక నిర్దిష్ట పాఠ్యక్రమమును నిర్ణయించెను. ఈ విధముగా 1350–1450 మధ్యకాలమందు వెలసిన సిద్ధేంద్రుడు కూచిపూడి విధానమునకు మూలవిరాట్టు.

దక్షిణ భారత దేశములోనీ కూచిపూడి నాట్య సంప్రదాయము అనతి కాలముననే బహుజన రంజక మయ్యెను. క్రీ 1507 ప్రాంతములో విజయనగరాధిపుడు వీరనరసింహ దేవరాయలవారి బృందమును తమ యాస్థా నమున కాహ్వానించెను. వీరు పయనమై దినాంతమున నొక యూరిలో విశ్రమించుచూ నడకసాగించిరి. కడప మండలములోని "సిద్దవటం" అను గ్రామమున నొక రేయి విశ్రమించిరి. స్థానిక ప్రభువైన సంబేటు గురవ రాయలు కటిక దుర్మార్గుడు, క్రూరుడు. సుంకము లడిగి నపుడు ప్రజ లీయనిచో అతిదారుణమైన శిక్షలు విధింపుచు గృహిణులను సైతము వీధిలో నిలిపి అవమానించెడి వాడు. కూచిపూడి భాగవతు లీ కార్యమును, దారుణ హింసాకాండను చూచి సహించలేక విజయనగరము చేరి చక్రవర్తి సమక్షమున సంబెలు గురవరాజు దుండగము లను వర్ణించుచూ నొక యంతర్నాటకమును ప్రదర్శిం చగా ఆ ప్రభువు గురవరాజు దుశ్చర్యలను విచారించి వానిని పట్టితెప్పించి చిత్రవధ గావించునట్లు శాసించెను. భాగవతులు సముచిత సత్కారముల నందుకొనిరి.

విజయనగర సామ్రాజ్య పతనానంతరము అక్కడ రాజాస్థానములో వర్ధిల్లు చుండిన కవులు, గాయకులు నట కులు ఇత్యాది కళాకారు లందరును తంజావూరు రాజ్యా స్థానమున కరుగగా అచ్చటి ప్రభువులు వీరికి ఆశ్రయ మిచ్చి సన్మానించిరి. క్రీ.శ 16 వ సం.లో కూచిపూడి భాగవతులకు తంజావుర రాజగు అచ్యుతరాయని ఆశ్ర యాభిమానములు లభించెను. రాజదర్బారులో వేరొక ప్రద ర్శన నిచ్చిరి. ప్రభువు సంతసించి వీరికి తన పేరుమీద "అచ్యుతపుర"మను యగ్రహారమును దానముగా నిచ్చెను. నేడీ గ్రామమే "మెలత్తూరు" అను పేర బరగుచున్నది. ప్రతిసంవత్సరమును భాగవత మేళము లిచట జరుగు చున్నవి. అందు తెలుగు యక్షగానములు ప్రదర్శించు దురు. వీరిలో ప్రముఖుడు బాలూ భాగవతార్. కొందరు కళాకారులు స్వగ్రామమగు కూచిపూడి వీడి పోజాలక అచటనే నిలిచిరి. అయితే వారికి రాజాదరణ లేదు. కృషి జీవనులు మాత్రమే. సర్కారు మండలములు గోల్కొండ నవాబు వశము కాగా కూచిపూడి కూడ నవాబు పరి పాలనలో చేరెను. నవాబులలో ఆఖరివాడగు "అబుల్ హసన్ తానీషా" 1678 సం॥లో తన సేనాపతియగు పింగళి మాదన్న తోడురాగా మచిలీపట్టణమును సంద ర్శింపనేగుచూ మార్గమధ్య మందున్న కూచిపూడి గ్రామ ములో నొక రేయి విశ్రమించెను ఆ సమయమున రాజ గోపాల దేవాలయములో కొందరు బాలురు భామా కలాపమును ప్రదర్శించుచుండిరి. నవాబు వారి గాన మాధుర్యమునకు తన్మయుడై తన సమ్ముఖమునకు పిలి పించి వారిచే భామాకలాపము తిరిగి ప్రదర్శింప జేసి మహదానంద భరితుడై, సేనాపతి సూచనపై కూచి పూడి గ్రామమును అగ్రహారముగా కళాకారులకు దాన మొసంగి, ఫర్మానా జారీ చేయించెను. కూచిపూడి కళా కారు లెంతయును సంతసించిరి. కాని అచిరకాలముననే భాగముల పంపిణీని గురించి అంతః కలహములు పొడ మెను. తుదకు వివిధ కుటుంబముల వారికి భాగనిర్ధారణ చేయుచు, 1763 సం.లో నైజాము నవాబు ప్రతినిధులగు మొసలికంటి కామోజీ పంతులు, కాండ్రేగుల జోగి పంతులు గారలచే "పారీఖత్తు" దస్తావేజు వ్రాయించ

బడెను. ఈ పత్రము ననుసరించి, వేదాంతం, వెంపటి, హరి, భాగవతుల, పసుమర్తి, జోశ్యుల, మహంకాళి ఏలేశ్వరపు ఈ కుటుంబములవారికి భాగములు నిర్ణయింపబడెను. ఈ దస్తావేజుల నకళ్లు నా వద్ద నున్నవి. ఆ యా కుటుంబముల వారీనాటికిని యీనాము భూముల ననుభవించుచు కళాభివృద్ధికి అంకితమై జీవించుచున్నారు.

సిద్ధేంద్రుడు రెండు నృత్యనాటికలు రచించి యున్నాడు. అవి "పారిజాతము", "గొల్లకలాపము". గొల్లకలాపమే తరువాత కాలములో "భామా కలాపము"గా వెలయుచున్నది. గొల్లకలాప మొక వేదాంత సంబంధమగు సంభాషణాత్మక గేయ కావ్యము. ఈ సంభాషణ ఒక గొల్ల పడుచు, ఒక బ్రాహ్మణుడు, వీరిరువురి మధ్య జరిగినది. మానవు లందరు సమానమని, కేవలం దైవభక్తియే ముక్తికి మార్గమని; యజ్ఞములు, తపములు నిష్ప్రయోజనములనీ గొల్లపడుచువాదన, కాలక్రమమున ప్రహ్లాద,రుక్మాంగద, హరిశ్చంద్ర, గయానాటకములు, రామనాటక మిత్యాది కథావస్తువులను నృత్య నాటకములుగా రూపొందించినారు.

ప్రతి కళాకారుడును దేహపరిశ్రమ విధిగా చేయవలెనను నియమము కలదు. వారి సర్వాంగములును, నటనకు, విన్యాసమునకును అనువగునట్లు మలచుటయే యిందుకు హేతువు. దండెములు, బస్కీలు ఒంటికాలు దండెములు అడవుసాము, చౌకం, మండెకొప్పు, కట్టైరవటు, జారు అడవు, నిలువు మొగ్గ, అలు, ప్రత్యాలి, ఇత్యాది సాము గరిడీలలో నేర్పరి కావలెను. సంయుక్త అసంయుక్త హస్తములు, 108 కర్ణములు, మండలములు నాట్య శాస్త్రములో నిర్దేశింపబడిన విధముగా హస్తము, శిరము, కన్నులు, కనుబొమ్మలు-వీటి విన్యాసము కూడ విధిగా నేర్చవలసి యుండెను. నృత్యముతో పాటు శాస్త్రీయ సంగీతములో కూడ వీరు నిష్ణాతులు కావలెను. అలంకార శాస్త్రముకూడ వీరిపాఠ్య భాగము. నాయికా నాయక భావములు క్షుణ్ణముగ అభ్యసింతురు. రసప్రకరణము, చతుర్విధ నటనా రీతులు, ఆంగిక, వాచిక, సాత్విక, ఆహార్యములును నేర్తురు. గాత్ర సంగీతము, అందలి భావములను వ్యక్తీకరించు హస్తముద్రల అంతర్గతమగు భావములను కనులతోడను, లయబద్ధమైన పాదచలనము వలనను వ్యక్తీకరించు నైపుణ్యము కలిగి యుండిరి. పాఠ్యక్రమము ననుసరించి కూచిపూడి నాట్య విద్య నేర్పబడును, పది సంవత్సరములు నిరంతర కృషి చేసిననే గాని యీ విద్యయందు కౌశలమలవడదు. వేషమునకు తగిన వస్త్రాద్యలంకరణములు కూడ విద్యార్థి తయారు చేసుకొనవలెను. నటకు డలంకరించుకొను యాభరణాదు లన్నియు పుంగు, బాడిదకర్రతో చేసినవి. రంగురంగు గాజుముక్కలు ఆభరణములలో పొదిగెదరు. లక్కతో రంగులు తయారు చేయుదురు స్త్రీ వేషధారణకు 32 విధముల ఆభరణములు పేర్కొనబడినవి. పురుష వేషమునకు 10 విధములైనవి కలవు, ఖడ్గము, ముఖాచ్ఛాదనము, రాజదండములతో సహా. సత్యభామ ధరించు నగలలో ప్రముఖమైనది. "జడబిళ్ళలు". దీనికి ప్రత్యేకమైన విలువ కలదట. శ్రీమహావిష్ణువు మోహినీ రూపము ధరించి దేవదానవులకు అమృతము పంచియిచ్చునప్పుడు అలంకరించుకొనెనట. విష్ణునకీ జడతో పని తీరిపోగా కృష్ణావతార మెత్తినప్పుడు సత్యభామకు కానుకగా నిచ్చెనట. ఈ జడబిళ్లలు ఒకదాని కొకటి తొగరు దారముతో సంధింపబడి పై నుండి క్రిందకు జడను కప్పివేయును.

విశ్వరూప చిహ్నము

ఈ కబరి బంధమునకు వామ పార్శ్వమున సూర్య బింబము వంటి "కుప్పె"యను అలంకరణము వేరొకటి కలదు. అర్ధచంద్రాకృతి గల "చంద్రవంక" యను మరియొకటి కుడివైపున నుండును ఈ చంద్రవంక నుదురుపై పడునట్లు ముత్యాలు కూర్చిన దండ యొకటి జడను కపోలమును కలుపుచు శిరోమధ్యమున పాపిట మీదుగా నుండి చిన్న చిలుక బొమ్మ చంద్రవంక మీద నొప్పుచుండును. జడమీద వరుస క్రమమున పై నుండి క్రిందకు దివ్యజ్ఞానమును సూచించు పాము పడగ, ఇరువది ఏడు నక్షత్రముల సూచించు నిరువదేడు బిళ్ళలు, చివరి భాగమున త్రిభువనములను, నవగ్రహములను సూచించునట్లు కొయ్యముక్కలతో గుత్తులుగా మలచి బంగారు రంగు పై పూత పూసి ఆలంకరణమును ధరించెదరు. ఇది విశ్వరూప చిహ్నమని భావము.

ఈ జడను నర్తకులు చాలా అభిమానించెదరు. భామకలాపమును ప్రదర్శించు నప్పుడు సత్యభామ తెర మరుగుననే యుండి యీ జడమాత్రము అందరకు కనిపించునట్లు తెరమీద వేయును. భామవేషధారితో సరిసమానముగా నటించగలిగిన వారెవరైన సభా సదులలో నేర్పు చూపవచ్చునని సవాలు విసరుటకట్లు చేయుదురట. ప్రేక్షకుల నుండి సమాధానము లేకపోయిన సాటిలేని మేటి నటుడని బిరుదము నొందినట్లు భావింపబడునట.

కూచిపూడి నాట్య కళా విశేషములు

ఒక 'నృత్యనాటిక'నే కూచిపూడి నాట్య కళయని పేర్కొందురు. భరతనాట్య శాస్త్రము ననుసరించి రూపొందించబడిన ఈ నృత్య నాటిక, క్షీరసాగర మథనము, లక్ష్మీ స్వయంవరము, త్రిపుర దహనము, లను పోలినది. నృత్త, నృత్య, నాట్యములను త్రివిధ లక్షణ సమ్మేళనమే నృత్యనాటిక. నృత్త భాగమున తీర్మానములు, జతులు, నృత్యమున శబ్దములు ఇందు జొప్పింపబడి ఆహ్లాదకరము లగుచున్నవి. శాస్త్రీయమును, స్వయంపూర్ణమును నగు నృత్య నాటిక కూచిపూడి రీతియందుద్భవించినది. నాట్యధర్మి, లోకధర్మి, వీటి సమ్మేళనము శ్రోతలను తన్మయులను జేయుచున్నది.

కూచిపూడి నాట్యరీతియందు నటకుడే స్వయముగా గాన మాలపింపవలయును. ప్రసంగము చేయవలసిన పట్లులందు తాను మాత్రమే చేయవలెను. ఏకకాలమందే నృత్యాభినయము కూడ చేయవలయును. తాండవ, లాస్య, నృత్యములును కలవు. పురుష వేషధారులు తాండవమును, స్త్రీ వేషధారిణులు లాస్యమును ప్రదర్శింతురు. నిష్కళంకమగు శాస్త్రీయ సంగీతమునే వీరంగీకరింతురు. వేషధారణ పరికరములు ప్రత్యేకతను సూచించు సాంప్రదాయకములైనవి.

నటకుడు నాట్యశాస్త్రమును సంస్కృత భాషను విధిగా నేర్చి ప్రవీణుడై ఉండవలెను. శాస్త్రీయ సంగీతమునందు నిపుణులు కావలెను. కేవలము గ్రంథపరిచయమే కాక శాస్త్రీయ నృత్య రీతుల నభ్యసించి యుండవలయును. తరతరములుగ కూచిపూడి కళాకారులు యావజ్జీవితము నీ కళకే అంకిత మొనర్చి వ్యాప్తి చేయుచున్నారు. విశుద్ధ నారీత్వము కలుషితమై పోవునని, సంఘము భ్రష్టమగునని యీ ప్రదర్శనములలో పాల్గొన కుండునట్లు స్త్రీలపై నిషేధముకలదు.

ప్రదర్శనములకు ఇదమిద్ధమను నాట్యరంగ స్థలముండదు. ఏ దేవాలయ ప్రాంగణమందో ఉన్నతమగు వేదిక నేర్పరతురు. అవసికల యవసర మే లేదు. వేదికపై ఇరువురు మనజులు తెరగుడ్డను అటునిటు పట్టుకొని నిలుతురు. మరుగున నున్న నటకులు రంగస్థలమున ప్రవేశింపగనే తెరను తీసివేయుదురు. పాత్రధారి ప్రేక్షకులకు తన్ను తానెరుక పరుచుకొనును. దీనినే "పాత్రవేశిక దరువు" అందురు. "నీ వెవరవు? ఏలవచ్చితివి ?" అని సూత్రధారుడు ప్రశ్నించి కథను సంక్షిప్తముగా తెలుపును. సర్వ సాధారణముగా వీరు ప్రదర్శించే కథలు భాగవతమునుండి సంగ్రహించినవే. అందువలన వీరికి "భాగవతులు" అను బిరుద మేర్పడినది. పండిత పామర జనుల కెల్లరకు వీరి ప్రదర్శనములు ఆనందదాయకములైనవి.

కూచిపూడి నృత్య నాటక మొక మధుర రసఖండము. నృత్యము, పాత్ర పోషణ వలన ప్రేక్షకులు ముగ్ధులయ్యెదరు. నిరంతరము ఆమోదదాయకములై వెలయుచున్న వీ నృత్యనాటికలు. కొన్ని ప్రదర్శనములు మూడు రాత్రుళ్ళు వరుసగా జరుగుచున్నవి. కథ ఎల్లప్పుడును పౌరాణికమే.

కూచిపూడి కళావతంసులు కొందరు ఈ మధ్య తమ ప్రదర్శనలలో అనేక నృత్య రీతులను కూడ చేర్చిరి. వీనికే 'శబ్దము' లని పేరు. పౌరాణికమగు నేదని యొక అఖ్యాయికను ఆధారముగా తీసికొని వినోదదాయకము లలితమునగు గేయములను కల్పించి నాటక మధ్యమున ప్రదర్శించు చుందురు. దశావతార శబ్దముకు పెదపులివర్రు నివాసి సిద్ధాబత్తుని రంగాదాసు విరచితము. పాఠ్యభాగమునందు 'జతులు' చొప్పించబడినవి. 'ప్రహ్లాద శబ్దమ్, వేలత్తూరు వెంకటరామయ్య రచన. శ్రీరామ పట్టాభిషేకము 'తుళజాజీ శబ్దమ్' దీనిని 18 వ శతాబ్దమున తంజాపురము నేలిని తుకోజీమహారాజు ప్రశంస. ఇటులనే "శివాజీ శబ్దమ్". "తద్ది శబ్దమ్" కాళహస్తిరాజుల ప్రశంసా కావ్యము. ఇటువంటి శబ్దముల రీతులు ఇరువదింటిని కూచిపూడివారు ప్రయోగించుచున్నారు. నాటక మధ్యమును ప్రేక్షకులు విసిగినట్టు తోచిన ఈ జతులను వినోదార్థము ప్రదర్శింతురు.

పైని పేర్కొనబడిన నృత్యనాటకములు, శబ్దములు కాక కూచిపూడి కళాకారులు జయదేవుని గీత గోవిందము; నారాయణ తీర్థులవారి తరంగములు, క్షేత్రయ్య పదములు, లయ, తాళ, బద్ధముగా నృత్య గానములు చేయుట కూడ అభ్యసించి యున్నారు. లీలా శుకుని శ్రీకృష్ణ కర్ణామృత శ్లోకములను అభినయింతురు. నాట్య భంగిమలు, విస్మయజనక మగు నైపుణ్యమును సహజత్వమును కూడ చూపెదరు. బాలగోపాల తరంగ గానము చేయుచు అభినయించు గోపిక వేషధారి తలపై జలపూర్ణ కుంభమము నిడుకొని నటించును. ప్రేక్షకుల వినోదార్థము ఇంకొక విద్యను కూడ వీ రభ్యసించి సిద్ధహస్తులైరి, హాస్యోక్తులతో చిత్రవిచిత్ర వేషములతో కవ్వించి నవ్వించి గ్రామములలో పర్యటించుచుందురు,

వీరినే పగటి వేషధారులు అని పిలిచెదరు,

ప్రదర్శ నారంభమున నాలుగు వేదములనుండి కొన్ని భాగములను వర్ణింతురు. నాట్యశాస్త్రము పంచమ వేద మని ప్రసిద్ది కదా. దీనిని బ్రహ్మదేవుడు సృష్టించె నని ప్రతీతి. ఋగ్వేదమునుండి పాఠ్య భాగమును, యజుర్వేదమునుండి అభినయము, సామవేదమునుండి గాత్ర సంగీతమును, అథర్వణమునుండి రసమును, సమ్మిళితము నొనరించినట్లు విశ్వసింపబడుచూ ఉన్నది. అందు వల్లనే నాలుగు వేదములనుండి కొన్ని భాగములను వర్ణించుటయు జరుగుచున్నది. తదుపరి రంగస్థలము పవిత్రోదకముచే శుద్ధి చేయబడును. దీనినే "పుణ్యాహ వాచన" మనెదరు. అనంతరము రంగాలంకరణము ముగ్గులతో రంగులతో పిమ్మట ధూపము రంగాధి దేవతకు ఏబదిఎనిమిది దీపములతో ఆరాధింతురు, ప్రేక్షకుల ఆశీర్వచనముల నర్థించుచు పూవులను వెదచల్లెదరు

అనంతరము ఇంద్ర ధ్వజ ప్రతిష్ట. నాట్య శాస్త్రము నందు ఈ ప్రక్రియ సంబంధించిన ఐతిహ్య మొకటి కలదు. "అమృతమంథనము" వస్తువుగా నాటకమును రచియింపమని దేవేంద్రుడు భరతముని నర్థించెనట. ఇదియే తొలుత ఉద్భవించిన నృత్య నాటిక కావచ్చును. అసురులు తమకు కలిగిన అవమానమునకు కోపోద్రిక్తులై తమపై శాబిక శక్తులచేత దేవతలను హింసింపసాగిరి. భరతుడేమియు చేయజాలకపోయెను. రాక్షసుల మద మణచుటకై ఇంద్రుడు తన ధ్వజముచేత వారిని సంహరించెను ఆ కారణముననే ఇంద్రి ధ్వజమునకు "జర్జర"మను నామాంతరము. దాని నింద్రుడు భరతున కొసగి ప్రదర్శ నారంభమున రంగస్థలమున నిలుపుమని ఆనతిచ్చెనట. అసురుల కది ప్రాణాంతక మైనది. పిమ్మట నిరాటంకముగ ప్రదర్శనము జరుగునట్లు వినాయకస్వామి రంగస్థలమునకు వచ్చి ఆశీర్వదించి పోవును. సూత్రధారుడు మరి ఇరువురతో కలిసి గురు ప్రార్థనాదికములను బృంద గానము చేయగా నాందీస్తోత్రముతో ప్రదర్శనము ఆరంభమగును.

సూత్రధారుడు తన ఒంకి కఱ్ఱతో రంగస్థలమున నిలుచును. బ్రహ్మదేవు డీ కఱ్ఱను భరతునకు బహూకరించెనట. "కుటిలకమణి" దీని పేరు. గురు స్తోత్రమైన పిదప ప్రేక్షకుల నుద్దేశించి ఇతడు స్వాగత వచనముల పలుకును. ప్రదర్శింపనున్న నాటక కథను చూపరుల కెరుకచేయును. అప్పుడు నాటకారంభము. సూత్రధారుడే విదూషకుడు కూడ. అతడు హాస్యరసము చిప్పిలినట్లు మాటలాడు నేర్పరి కావలెను. హావ భావప్రకటనలోను, వచో చమత్కృతియందును ఆరితేరినవాడు విదూషకుడు.

కూచిపూడి కళాకారులలో కొందరు ప్రముఖులను పేర్కొని వారి కళా సేవను సంస్మరించుట సముచితము. గత శతాబ్దమున ప్రఖ్యాత పురుషులు - 1. వేదాంతం సాంబయ్య, 2. హరి చలపతి, 3. భాగవతుల రామయ్య - ఈయన గొల్ల కలాపమును స్వకపోల కల్పితములగు దాణీలను ప్రవేశపెట్టిన వ్యక్తి, 4. భాగవతుల దశరథ రామయ్య, 5. భాగవతుల రామదాసు, 6. నాగలింగయ్య, 7. సుబ్రహ్మణ్యం, 8. విస్సయ్య, 9. బొక్కా పార్వతీశం ఇత్యాదులు. ఈ శతాబ్ది ప్రారంభ కాలములో వెంపటి వెంకటనారాయణ ప్రసిద్ధ పురుషు డని అతని మేధా శక్తిని పెద్దలు నేటికిని ప్రశంసింపుచున్నారు.

వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి పలువురు శిష్యులనీ కళయందు ప్రతిభావంతులుగా తయారుచేసియున్నారు. ఆయనవలన శిక్షణ పొందినవారిలో కుమారి యామినీ కృష్ణమూర్తి, ప్రఖ్యాత ఔత్తరాహిక నటకులు ఉదయశంకర్, రాగిణిదేవి, శాస్త్రిగారు తమ డెబ్బదవ యేట ప్రదర్శించిన అపూర్వ నాట్య విన్యాసమునుచూచి విభ్రాంత సమ్మోహితులైరి. కీ॥ శే॥ చింతా వెంకట రామయ్య (వెంకటరామా నాట్యమండలి సంస్థాపకులు) ఆదర్శ గురువర్యుడు - సూత్రధారుడును. వీరి ప్రదర్శనల నెన్నో నేను చూచినాను. దాదాపు అరువది మంది శిష్యులను ఈ నాట్యకళయందు ప్రవీణులుగా చేసినారు. అట్టివారిలో వేదాంతం రాఘవయ్య, వెంపటి సత్యం, పసుమర్తి వేణుగోపాలకృష్ణ శర్మ, ప్రత్యేక ప్రశంసనీయులు. వెంకట్రామా నాట్యమండలి సంస్థాపకులు చింతా వెంకట రామయ్యగారి కుమారుడు కృష్ణమూర్తి. ప్రస్తుతము నాట్యమండలి అధినేత. పలు వ్యయ ప్రయాసలకోర్చి ఈ కళను దోహదముచేయు అతని కృషి ప్రశంసనీయము. స్త్రీ వేషధారణకు రాష్ట్రపతి పతకమును బహూకృతి నందిన సత్యనారాయణ కీయన గురువు.

పై విషయములను సమీక్షచేయగా కూచిపూడి నాట్యకళ నిస్సంశయముగా శాస్త్రీయ మని అంగీకరింపక తప్పదు. భరతనాట్య శాస్త్రచోదితమగు నాట్యరీతి యనియు సిద్ధాంతీకరింపవచ్చును. పరంపరాగతమగు నొక విధాన మని పేర్కొనుట సత్యదూరము. కూచిపూడి నృత్య నాటికల ప్రత్యక్షముగ చూడనివారెవ్వరో ఇట్లన వచ్చును. ఢిల్లీ నగరమున శాస్త్రీయము లని ఆమోదింపబడిన నాట్య రీతుల నెరిగినవారిని రావించి, నిష్పాక్షికులగు నిపుణుల సమ్ముఖమున ప్రదర్శింప జేసిననే కూచిపూడి

కళ శాస్త్రీయమగునా, కాదా యను సంశయము విచ్ఛిన్నము కాగలదు. నిర్దుష్ట శాస్త్రీయ ప్రమాణములకు ఏమాత్రము ఈ నాట్యము తీసిపోదని నా నమ్మకము.

కొలది కాలమునుండి కూచిపూడి నాట్యకళ యందు ప్రజలకు విపరీతమైన అభిలాష ఏర్పడినది. దేశమున నెచ్చట నాట్యకళా ప్రదర్శనము జరిగినను కూచిపూడి నాట్యము కార్యక్రమ మందు జోడింపబడుచున్నది. కాని కృత్రిమ, సంకర నాట్యము కూడ కూచిపూడి యను పేరిట చెలామణి యగుచున్నది. ఈ సాంకర్యములను నివారించు తలంపుతో స్వచ్ఛమగు కళను వ్యాప్తిచేయ నెంచి ఆ గ్రామమున ప్రముఖులైన కళాకారుల ఆధ్వర్యమున నాట్యకళాశాల యొకటి స్థాపితమై యున్నది. ఈ సంస్థకు అనుబంధముగా విద్యార్థులకు హాస్టలు కలదు. ప్రదర్శనశాల నిర్మాణములో నున్నది. యావద్భారత దేశమునుండి ఈ కళయందు శిక్షణ పొందదలచిన యువకులను ఆహ్వానించునున్నాడను. కేంద్ర సంగీత అకాడమీ వారు, ఆంధ్రప్రదేశ అకాడమీవారు ఈ సంస్థకు ద్రవ్య సహాయము చేయుచున్నారు. ఇతోధికముగా ఆర్థిక బలము చేకూర్చవలసియున్నది.


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**



**VIJAYA CORALS**

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

*AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS*
*TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS*
CORAL ROSES,JADE LEAVES
GRADUATED CULTURED PEARL NECKLACES
*OTHER COSTUME JEWELRY*

AT DISCOUNT PRICES

**CALL VIJAYA**
BY APPOINTMENT ONLY
MAIL ORDERS ACCEPTED
**(718) 523-4022**



**CALL INDIA FOR 59¢ / MIN**

ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5 Processing fee = 170 Minutes to India)

No Activation Fees
No Added Surcharge
No Switching Present Carrier
No Monthly Fees
No Fine Print
No Minimum Usage Required

SEND YOUR CHECK OR MONEY ORDER TO:

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE



# The Carnatic Music Association Of North America, Inc.

## Has great pleasure in Announcing its Spring Program

Saturday, March 22, 1997 3:30PM
**Sri U. Srinivas - Mandolin**
**Sri S. D. Sridhar - Violin**
**Sri Palghat Raghu- Mrdangam**
**Master Anand - Mrdangam**
Somerville High School, Davenport Ave., Somerville, NJ

Saturday, April 12, 1997 3:30PM
***Sangeetha Kalanidhi* Dr. N. Ramani - Flute**
**Sri Anantha Krishnan - Violin**
**Sri Tiruchi Sankaran - Mrdangam**
Somerville High School, Davenport Ave., Somerville, NJ

Saturday, May 10, 1997 6:00PM
A Scintillating **DANCE BALLET**
***"L A K S H M I P R A B H A V A M"***
**Choreography by Smt. Radha**
**Music by Sri Ravikiran (Chitraveena Maestro)**
**Music Compositions by Sri Thanjavur Sankara Iyer**
New Brunswick High School, Livingston Ave., New Brunswick, NJ

**FOR INFORMATION CALL:**

1. Mrs. Asha Janardhan (908) 322-8750
2. Mr. Y. Chandramouli (908) 432-9663
3. Mr. T. V. Krishna (201) 927-1662
4. Mr. N. Ramanan (201) 239-5660
5. Dr. S. Sowrirajan (908) 972-4303
6. Mr. Swami Nathan (201) 586-4301
7. Mr. G. S. Subbiah (914) 638-4841
8. Dr. Uma Roy (201) 262-7151
9. Mrs. Vasudha P. Natarajan (908) 572-3748
10. Mrs. Vijaya Venkatesh (908) 665-9256

**TICKET INFORMATION:**
**Mandolin(3/22), Ramani(4/12) and Dance Ballet(5/10)**

| | Combination | Individual |
|---|---|---|
| Members | $40 | $15 |
| Non Members | $55 | $20 |
| Front 6 Rows: Members | $60 | $25 |
| Front 6 Rows: Non Members | $75 | $30 |

**Concerts FREE for CMANAJr. Members. All combination tickets must be purchased before the first concert (3/22/97)**

**Do Not Miss Other Fine Concert Series**
1. April 27, 1997 - Sri K. V. Narayanaswami
2. May 31, 1997 - Sri Balaji Shankar
3. June 14, 1997 - Sri O. S. Thiagarajan

**All concerts at HTCS Auditorium, Bridgewater, NJ**

Individual Tickets for KVN, Balaji Shankar andOST concerts areavailable


**Grand Season Ticket for all 6 programs**
***Members*; $60 *Non Members* : $80**

# మల్లిఖార్జున

రావా! మల్లిఖార్జున! రావా!
దిగిరావా! నాగార్జున! దిగిరావా!।
శిఖరాగ్రన తపమనెడి నెపమున
కనులు మూసికొని ఓంకారమున జేసే నీకు
వినిపించునా ఆలాపనలు, ఆవేదనలు
కనిపించునా అంతరాత్మలూ...॥
అహంకారముతో నినుకాదన్న
తనయుని తలనరికి వైచితివి
అకారణముగా భక్త కన్నప్ప
కన్నులను గైకొంటివి
అక్రమముగా దానవ వీరులకు
వరములిచ్చిన నీకు
వినిపించునా ఆలాపనలు, ఆవేదనలు
కనిపించునా అంతరాత్మలూ...॥
శివుని ఆజ్ఞ లేనిదే చీమైన కుట్టదని
తెలియనివారికి కన్నెర్రజేసి
తాండవమాడి భంగపరచేవు
కాలనాగునితో కాటేయించేవు
భగభగమని ముక్కన్ను తెరిచే నీకు
వినిపించునా ఆలాపనలూ, ఆవేదనలూ
కనిపించునా అంతరాత్మలూ...॥
ఆకసమున నురికే గంగా భవానీ మోసేవు
గరళమంతయు మ్రింగి నీలకంఠుడయ్యేవు
ఈ ఆలాపనలు, ఆవేదనలు మోయగలేవా
జగత్ నిండిన ఓంకారము ఆలాపనే కాదా!
ఆవేదనే కాదా॥
వినరావా! శ్రీలక్ష్మీ ఆలాపన! ఆవేదనా!
కనరావా! ఈ అంతరాత్మ!
నాగభూషణునితో కూడి కళ్యాణగౌరితో రావా॥
రావా! మల్లిఖార్జున! రావా!
దిగిరావా! నాగార్జున! దిగిరావా!

– సాయిలక్ష్మి

**Lexington, KY**




## ద్వితీయ ఉత్తమ రచనల పోటీ

"ఈశ్వర" నామ సంవత్సర ఉగాది ఏప్రిల్ 8, 1997) సందర్భంగా, అమెరికాలో నివసిస్తున్న తెలుగు రచయితలను ఉత్తేజ పరిచే ఉద్దేశంతోనూ, ఔత్సాహికరచయితలను ప్రోత్సహించే అభిలాషతోనూ, ఈ ఉత్తమ రచనల పోటీలని నిర్వహిస్తున్నాం. గత ఉగాది( 1996) లో జరిపిన మొదటి పోటీ లో అనేకమంది రచయితలు పాల్గొని మా ప్రప్రథమ తెలుగు రచనల పోటీని దిగ్విజయంగా జరిపించారు. ఆ ప్రోద్బలంతో ఈ రెండవ పోటీలో నవలా రచన కూడా జోడించాం.

**ఉత్తమ కథానిక: మొదటి బహుమతి: $116 రెండవ బహుమతి: $58**

**ఉత్తమ గేయం: మొదటి బహుమతి: $116 రెండవ బహుమతి: $58**

**ఉత్తమ నవల: మొదటి బహుమతి $200**

**కథలు, గేయాలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ: ఏప్రిల్ 8, 1997 (ఈశ్వర నామ సంవత్సర ఉగాది)నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ: జూన్ 1, 1997.**

**ముఖ్య అంశాలు:**

1. తెలుగులో కథానికలు పది పేజీలు, గేయాలు రెండు, మూడు పేజీలు. నవల రెండు వందల పేజీలు. వ్రాత పతి మించ కూడదు

2. ఉత్తర అమెరికా నివాసు లైన రచయితల అముద్రిత, స్వీయ రచనలు మాత్రమే పోటీకి అంగీకరింప బడతాయి. కలం పేరుతో వ్రాసినా, అసలు పేరు, చిరునామా, ఫోన్ నెంబరు మాకు తెలియాలి.

3. రచనలు వ్యావహారికంలో గాని, గ్రాంథికంలో గాని ఉండవచ్చును.

4. ఉత్తమ రచనల నిర్ణయం డా. పెమ్మరాజు వేణుగోపాల రావు (అట్లాంటా, జార్జియా) గారి ఆధ్వర్యంలో అజ్ఞాత న్యా య నిర్ణేతలు విడివిడి గానూ, కలిసి నిర్ణయిస్తారు.

5. బహుమతి పొందిన రచనలు, ప్రచురణార్హమైన మిగిలిన రచనలూ, పుస్తక రూపేణా ప్రచురించబడతాయి.

6. రచనలు దేశికాచారి గారి "పోతన" ఫాంట్స్ లో టైప్ సెట్ చేసి పంపించి, మాకు సహాయ పడితే చాలా కృతజ్ఞతలు.

**రచనలు పంపవలసిన చిరునామా:**

Vanguri Foundation Of America, Inc.
P.O. BOX 1948
Stafford . Tx . 77497

వివరాలకు: పి. వేణుగోపాల రావు:

ఇల్లు 404 634 4982, ఆఫీసు 404 727 4297

వంగూరి చిట్టెన్ రాజు :ఇల్లు, 281-493-9054, ఆఫీసు 281-4994444

# నేను

నేను.....

నిర్భయుణ్ణి ధీబలుణ్ణి
తలయెత్తుకు తిరుగువాణ్ణి
జ్ఞానమనే పవనాలను
హాయిగా పీల్చువాణ్ణి
విజ్ఞానమనే పావురాన్ని
స్వేచ్ఛగా వదలువాణ్ణి

నేను.....

అత్యుత్తమ గమ్యాలకు
దప్పికంటూ లేకుండా
శ్రమించుతూ పోవువాణ్ణి
మాటంటే మాటయనీ
దాన్నెప్పుడు తప్పననీ
నిశ్చయించుకున్నవాణ్ణి
సంకుచితపు భావాలను
అవికట్టే కుడ్యాలను
భేదించుకు పోవువాణ్ణి

నేను.....

మృతాలైన మూఢమైన
నమ్మకాల ఎడారుల్లో
ఇంకకుండ జంకకుండ
ఎండమావి కాకుండా
ఎంతెంతటి దూరమైన
పిల్లవాగులా సాగే
హేతువాది నైనవాణ్ణి
ఇలా కలలుకంటూ వున్నవాణ్ణి!

– వేణు దశిగి
**Shelton, CT**


# శనివారం సమస్య


-భావరాజుపరబ్రహ్మమూర్తి
**Parsippany, NJ**

అయిదు రోజుల ఆఫీసు హడావిడి అయి శనివారం వచ్చిందని ఆలస్యంగా లేచా. మీరేం చేయాలి అని అడుగుతుంది మా ఆవిడ. దీనితో శనివారం సమస్య ఎప్పటిలాగే మొదలవుతుంది. ఏముంది బాంకు, పోస్టాఫీసు, కారు పని మొదలైన ఈ రోజే వీలయే పనులు మామూలేగా అంటాను నేను. ఇక పెరిగిన 'లాన్', సర్దవలసిన 'గరాజ్', ఇంటికి తెచ్చుకున్న ఆఫీసు పని, తెలుగు జ్యోతి పని ఉండనే ఉన్నాయి కదా అనుకుంటూండగా... రావుగారింట్లో మధ్యాహ్నం భోజనం అని చెప్పాను గుర్తుందా అనడిగింది. గుర్తు లేదు... నేను పరధ్యానంగా ఉన్నప్పుడెప్పుడో చెప్పివుంటావు అంటాను నేను, నేనుచెప్పినప్పుడు మీకు పరధ్యానం అంటుంది మా ఆవిడ! ఏడాది పాపాయి పుట్టినరోజా? లేక పదహారేళ్ళ అమ్మాయి పార్టీయా? అవేమీ కాకపోతే పుణ్యంకోసం ఎవరన్నా వ్రతం చేసుకుంటున్నారా? అవేంకావండి ఉత్తినే పిలిచారు. ఇల్లు మార్పులు చేయించి క్రొత్త ఫర్నిచరు కొన్నారుట అంతే. మనం వెళ్లక తప్పదు మన స్నేహితులంతా వెళ్తున్నారు. వంటకి సహాయం అడిగితే అంతా 'కేటరింగ్'ట... పైగా 'తెలుగు కేటరర్'ట కూడా అంది మా ఆవిడ.

పెళ్ళా కాదు, వడుగూ కాదు, పోనీ తెలుగు కళా సమితి సమావేశం అంటే అదీ కాదు. మరి మనం ఇల్లాంటివెన్నో వెనకటికి చూశాం కదా! అనబోతుండగా ఆదివారం ఒక 'ఫండ్ రైజింగ్' విందు అని మరో చల్లటి వార్త చెప్పింది మా ఆవిడ. దేనికి డబ్బు అనడిగితే, తెలీదు, డబ్బు కొంత వచ్చాక ఎవరికియ్యాలో ఆలోచిస్తారుట అంది, నేను పనులకి ఆదివారం ఉంది కదా అని సర్దుకుంటూంటే.

'సారీ టు ట్రబుల్ యూ' అన్నాడు మిత్రుడు ఫోనులో ఆదివారం వాళ్ళ అమ్మగారిని జె.ఎఫ్.కె. లో రిసీవ్ చేసుకుని లగ్వార్డియా లో విమానం ఎక్కించమని కోరుతూ. సరే అన్నాను వెంటనే ఒక కారణం తెలియని ఫండ్ రైజింగ్ విందన్నా మానవచ్చని ఆశతో... మళ్ళీ వచ్చే శని, ఆది వారాల కోసం ఎదురుచూస్తూ!



# SECOND GENERATION CAREERS

Four years ago I used the following questionnaire to interview and understand how our second generation was doing with careers. I had a very small sample. Now there are many more graduated and working. I request our members to pass on the questionnaire to their children or friends who just started working. I will summarize the responses (all names protected) and publish in a future Telugu Jyothi issue. I think children who are still in schools would find some useful information in my summary.

1. Please provide brief background - field, how long employed, type of work (office administration, technical - planning, computer related, production, health related, etc.)

2. Do you feel you are a foreigner (perhaps similar to your parents), or more like a "full" American?

3. How do others in the work environment treat you with respect to the above question?

4. If there are any negative feelings related to the above, does your cultural identity help you to cope up with life better, worse, or it is not relevant?

5. How do you view your future, optimistic, pessimistic, or uncertain?

6. If you turn the clock to your secondary school years, what would you do differently? (non-academic activities, cultural, etc.)

7. What would you do differently if you turn the clock to college days? (major, other activities)

8. What do you advise to the Indian students in the secondary schools today? (non-academic activities, cultural, etc.)

9. What advise do you have to parents of young children in bringing up and shaping their children for success in their life (career, marriage, social, cultural, etc.)

10. Overall, are you happy that your parents decided to live in US resulting in you and your future generations becoming US citizens?

11. Do you have any other comments?

Please send responses (anonymous if you wish) to these questions, or respond in free format addressing the topics in general: Murty Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054
email: murtypbhavaraju@worldnet.att.net

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: ____________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ____________________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

____________________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ____________________________

____________________________

ADDRESS: ____________________________
No. Street

____________________________
City State/Zip Code

PHONE: ____________________________
Home Office

OCCUPATION: ____________________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
D 450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060

Children of the members automatically becomes members of the TFAS Youth Association. **Children above 18, working and living away from home should seek membership separately.**

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

********************************************

Change in Address:
Name:____________________________
Address:____________________________

City/State/Zip Code____________________

**F96118605:** Alliance invited from employed and professional boys for 28 yrs/5'2", BDS from educated Naidu/Beluga family. Currently in Bangalore and planning to be in USA during Spring'97. Reply w/photo and biodata to: P.O.Box 5306, Beaverton, OR 97006.

**F96118705:** Uncle well settled in US invites correspondence from well settled Vaishnava boys for a beautiful 22 yrs, 5', BVSC & AH, graduating in March 1997 in India. Pl. reply with photo to the following address.

**F96118805:** Uncle, well settled in US invites correspondence from well settled vaishnava boys for a beautiful 23, yrs. 5'2", Diploma in Computer Sciences and working in India. Pl. reply with photo to the following address.

**F97018903:** Telugu Arya Vysya brother invites alliance for sister who has Ph.D. (Mol. Biology) age 31, 5'3", currently doing post doctoral research. Please reply with biodata to O.K., 5676 Broadview Rd.. #0635, Parma, OH 44134-1642.

**F97029102:** కౌండిన్య ఎగోత్రం, తెలుగు బ్రా హ్మణ వధువుకు– 26, 5' 1½", ఎం.ఏ, కం ప్యూటర్లో పి.జి. డిప్లొమా, ఎంగీతంలో ఎర్టిఫికట , హె దరాబాదు ఆకాశవాణ వీణ కళాకారిణ–వివా హావి షయుఎ తెలుగు బ్రా హ్మణ కుటుంబం నుండి ఎం ఎదించండి. అమ్మాయి ఇట వల ఇండియానుండి వచ్చి మ్యాజ ర్సీలో ఉన్నది. తెల్లని రంగు, సాం ఎదాయుఎ వ కుటుంబం, వీణ, గాత్రంలో ప్రావీణ్యత గల ఈ అమ్మాయికి మంచి చదువు, ఉద్యోగం, ఎంగీతం అంట గౌరవంగల అబ్బాయిలు ల క వారి కుటుంబం వారు ఎం ఎదిం పులక (908) 617-1290 పిలవమని కోరుతున్నాము.

**F97029202:** Hindu parents invite alliance for Attorney daughter, US citizen, very beautiful, fair, raised with Indian values, 27,5'4", from MD's, Attorneys and/or MBAs aged 27-32 yrs. Caste no bar. Interested parties can send their recent photograph and biodata to P.O. Box 7283, Hudson, FL 34674

**F97039301:** Telugu Brahmin parents invite correspondence for their daughter 25/5'5", fair complexion, born & raised in US – from US raised medical professionals. Please respond with photo and biodata to the address below.

**F97039401:** Alliance invited for Telugu Srivaishnava Brahmin girl in India, 25yrs, 5'5", very beautiful, well educated, seeking Telugu Brahmin boys, well settled doctors, engineers, professionals. Reply with returnable photograph and horoscope details.

**M96116705:** Telugu Arya Vysya parents invite correspondence from well educated, employed, US settled girls for their son, 30, 5'8½", fair complexion, green card holder, software systems qualified and working for an international company in Atlanta. Pl.Cl. (610) 391-1473.

**M96116805:** Telugu brahmin parents (Atreyasa Gotram) currently in USA are looking for a match for their son, 29 yrs. B.Tech IIT, MS in Mech. Engg. and Computer Sciences and employed near San Francisco. The girl should be from Telugu Brahmin Family, 23-27 yrs. and studying or working in USA. Pl. Cl. (573) 445-3162 or (314) 928-6780.

**M96126904:** Parents invite correspondence from Telugu Brahmin girl for alliance for their son, 31 yrs, computer consultant in a reputed firm in Long Island, NYC. Call (516) 928-9868.

**M97027002:** Telugu Arya Vysya, highly educated, handsome, smart professional, 26/5'8",seeks alliance from Telugu Arya Vysya, professional girls in USA. Pl.call (908) 572-2359 after 8 P.M EST.

**M97027102:** Hindu parents invite alliance for a very attractive, handsome, ambitious entrepreneur son 28/5'10" pursuing MBA from beautiful MDs, Attorneys, MBAs 23-27 yrs, 5'4" to 5'7" tall. Please reply with biodata and picture to P.O. Box 7283, Hudson, FL 34674. Caste no bar.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**

## TWELVE RULES FOR A HAPPY MARRIAGE

1. NEVER BOTH BE ANGRY AT ONCE
2. NEVER YELL AT EACH OTHER UNLESS THE HOUSE IS ON FIRE
3. YIELD TO THE WISHES OF THE OTHER AS AN EXERCISE IN SELF-DISCIPLINE,IF YOU CAN'T THINK OF A BETTER REASON
4. IF YOU HAVE A CHOICE BETWEEN MAKING YOURSELF OR YOUR MATE LOOK GOOD-CHOOSE YOUR MATE
5. IF YOU FEEL YOU MUST CRITICIZE,DO SO LOVINGLY
6. NEVER BRING UP A MISTAKE OF THE PAST
7. NEGLECT THE WHOLE WORLD RATHER THAN EACH OTHER
8. NEVER LET THE DAY END WITHOUT SAYING AT LEAST ONE COMPLIMENTARY THING TO YOUR LIFE PARTNER
9. NEVER MEET WITHOUT AN AFFECTIONATE GREETING
10. WHEN YOU'VE MADE A MISTAKE,TALK IT OUT AND ASK FOR FORGIVENESS
11. REMEMBER,IT TAKES TWO TO MAKE AN ARGUMENT,THE ONE WHO IS WRONG IS THE ONE WHO WILL BE DOING MOST OF THE TALKING
12. NEVER GO TO BED MAD

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

✦ **Business** ✦ **Executive**
✦ **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds


**RETIREMENT PLANS**

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

**ANNUITIES**

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.



Sekhar Vemparala MBA, CFP

## American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS ®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents